# కెసి కెనాల్ రైతులను బతికించాలి

## ఎమ్మెల్సీ అభ్యర్థులకు యునైటెడ్‌ఫోర్స్ వినతి

**విశాలాంధ్ర-పులివెందుల:** రాయలసీమ రైతులకు అతి ప్రాముఖ్యమైన తుంగభద్ర సమాంతర కాలువ నిర్మించడంతో పాటు కెసి కెనాల్ రైతులను బతికించాలి రాయలసీమ శాసన మండలి అభ్యర్థులను యునైటెడ్‌ఫోర్స్ విన్నవించింది. ఈ సందర్భంగా యునైటెడ్‌ఫోర్స్ అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఆర్‌డిఎస్ ప్రాజెక్టును నిర్మించి కెసి కెనాల్‌ను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రాయలసీమ ప్రాంత వాసుల విలస నివారణకు గుండ్రేవుల, వేదవతి ప్రాజెక్టులను నిర్మించాలన్నారు. అదే విధంగా ఆలమట్టి నుంచి టూ బుక్కపట్నం వరద కాలువను నిర్మించి అనంతపురం జిల్లాలోని పెన్నానది ఉపనదులను కాపాడుకోవాలన్నారు. సిద్దేశ్వరం దగ్గర నిర్మించబోయే ఐకానిక్ బ్రిడ్జ్‌కు బదులుగా " బ్రిడ్జ్ కమ్ బ్యారేజ్ "ను వెంటనే నిర్మించి క్రిష్ణా పెన్నా నదులను అనుసంధానం చేసి గాలేరి -నగరి, తెలుగు గంగ, హంద్రీనివా మొదలగు ప్రాజెక్టులకు సముద్రం పాలవుతున్న వరదనీటి ద్వారా మన రాయలసీమ ఆయకట్టు రైతులకు నీళ్లివ్వాలని కోరారు. వైజాగ్ సమ్మిట్ ద్వారా మన ఏపికి వస్తున్న పరిశ్రమలను జనాభా ప్రాతిపదికన రాయలసీమలో కూడా పరిశ్రమలను ఏర్పాటు చేసి అభివృద్ధిని వికేంద్రీకరణ ద్వారా రాయలసీమ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ,శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూల్ లోనే రాజధానిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణానది యాజమాన్యం బోర్డును కర్నూల్ లోనే ఏర్పాటు చేయాలన్నారు. ,రాయలసీమకు మధ్యలో ఉన్న తాడిపత్రి బెటాలియన్ భూములలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ గానీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం గానీ నిర్మించాలని కోరారు. జిల్లాకు వంద టీఎంసీలు నిల్వ ఉంచుకోగల ప్రాజెక్టులను రాయలసీమలో వెంటనే నిర్మించి గుడ్ ఇయర్ లో మంచి వర్షాలతో క్రిష్ణా,పెన్నా నదుల ద్వారా సముద్రం పాలయ్యేవరద నీటిని సీమ ప్రాజెక్టులకు తరలించాలి. విభజన చట్టంలో ఉన్న భుందేళ్ ఖండ్ తరహా ప్రత్యేక ప్యాకేజీని మన రాయలసీమకు వెంటనే అమలు చేయించి,మిగిలిన ఏపి విభజన హామీలను కేంద్రంతో నెరవేర్చాలన్నారు. ఆ దిశగా ఎమ్మెల్సీ అభ్యర్థులు కృషి చేయాలని కోరారు.

## వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు లభించని మోక్షం: తులసిరెడ్డి

**విశాలాంధ్ర-వేంపల్లె:** వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులకు ఎలాంటి మోక్షం లభించలేదని కాంగ్రెస్‌పార్టీ మీడియా చైర్మన్ తులసిరెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 బడ్జెట్‌లోనైనా సాగునీటి రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయానికి ప్రధాన రాష్ట్రమన్నారు. వ్యవసాయానికి సాగునీటి రంగం గుండె కాయ లాంటిదన్నారు. అటువంటి సాగునీటి రంగానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించి ఖర్చు చేయడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతన్నారు. కాంగ్రెసు ప్రభుత్వాలు మొదటి నుండి కూడ సాగునీటి రంగానికి మొత్తం బడ్జెట్‌లో 15 నుండి 17 శాతం నిధులు కేటాయించి ఖర్చు చేసేవన్నారు. అందువల్లనే శ్రీశైలం రిజర్వాయర్, నాగార్జున సాగర్ ప్రాజెక్టు, ప్రకాశం బ్యారేజీ, ధవళేశ్వరం బ్యారేజీ పూర్తనయిట్లు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా ఖ్యాతి చెందిందన్నారు. తెలుగుగంగ, గాలేరి - నగరి, హంద్రీనీవా, వెలిగొండు, పులిచింతల పాటు ఇతర భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో సింహ భాగం పనులు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు 32 శాతం కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని తెలిపారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిందన్నారు. టిడిపి, వైకాపా పార్టీలు సాగునీటి రంగానికి నిర్లక్ష్యం చేశాయని ధ్వజమెత్తారు. టిడిపి హయాంలో మొత్తం బడ్జెట్ లో 9 శాతం మేరకే సాగునీటి రంగంపై ఖర్చు చేసిందని చెప్పారు. వైకాపా పాలనలో సాగునీటి రంగానికి మరింత నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. మొత్తం బడ్జెట్ లో 5 శాతం మాత్రమే కేటాయించి అందులో సగం మాత్రమే ఖర్చు చేసింది అన్నారు. 2019-20లో బడ్జెట్ రూ 13139 కోట్లు కేటాయించి రూ 5335 కోట్లు (40శాతం)ఖర్చు చేసిందని చెప్పారు. 2020-21 లో రూ 11806 కోట్లు కేటాయించి రూ 5228 (44శాతం) చేసిందన్నారు. 2021-22 లో రూ 13518 కోట్లు కేటాయించి రూ 8428 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. 2022-23లో రూ 11482 కోట్లు కేటాయించిందని చెప్పారు. కేటాయింపులు తగ్గడంతో పాటు కేటాయించిన నిధులు కూడా ఖర్చు చేయక పోవడంతో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు నత్తనడకన సాగుతున్నాయి అన్నారు. కనీసం 2023-24 బడ్జెట్ లో నైనా 15 శాతం కేటాయించి ఖర్చు చేయాలని తులసిరెడ్డి కోరారు.

## పరిహారం పంపిణీలో జాప్యం ఎందుకో:బీజేవైఎమ్

**విశాలాంధ్ర-వేంపల్లె:** వేంపల్లె పంచాయతీ పరిధిలోని పాపాఘ్ని నదీతీరాన వెలసిన వృషభాచలేశ్వర దేవస్థానానికి సంబంధించి పరిహారం పంపిణీలో జాప్యం ఎందుకని బీజేవైఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ ప్రశ్నించారు. ఇందుకు స్థానిక వృషభాచలేశ్వరస్వామి ఆలయం ఎదుట ఆయన బీజేపీ నాయకులతో కలిసి శనివారం నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా దేవస్థానం వారు గ్రామపంచాయితీ ద్వారా ప్రభుత్వానికి 12లక్షల రూపాయలు చెల్లిస్తున్నారన్నారు. మరి మసీదు కమిటీ వారు కేవలం 3 లక్షలు మాత్రమే చెల్లిస్తున్నారు అయితే నష్ట పరిహారం విషయంలో మసీదు కమిటీకి 3 కోట్ల 70 లక్షలు దేవస్థానానికి 1 కోటీ 50 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. దేవస్థానం వారు స్థలం కోల్పోయి నెలలు గడుస్తున్నా పట్టించుకునే వారు లేరని ఆరోపించారు, అత్యధిక మెజారిటీ ఉన్న హిందువుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం హిందువుల ఆలయాలపై ఆస్తులపై ఎందుకింత నిర్లక్ష్యం వహిస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. మసీదు కమిటీ వారు తమ ఖాతాలో నష్ట పరిహారం నిధులు వచ్చాకే వారి గదులు తొలగించారని వీటన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు ,ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకుని దేవస్థానానికి రావలసిన నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యురాలు సుస్మా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, బీజేపీ మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి శివకృష్ణ ,వినయ్ ,' మేష్, చంద్ర ఓబుల్ రెడ్డి ,ఓబులేసు, తిరుమలరెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లంకమల అభయారణ్యంలో కూంబింగ్: ఎర్రచందనం దుంగలు పట్టివేత

**విశాలాంధ్ర-సిద్దవటం :** లంకమల అభయారణ్యం లోని సిద్దవటం రేంజ్ రోళ్లబోడు, సిద్దవటం బీటుల్లో రెండు బృందాలు గాలింపు చర్యలు చేపట్టి 26 ఎర్రచందనం దుంగలను పట్టుకున్నట్లు సిద్దవటం రేంజర్ ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటం అటవీశాఖ కార్యాలయంలో పట్టుబడిన ఎర్రచందనానికి సంబందించిన వివరాలను శనివారం ఆయన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లంకమల అభయారణ్యంలోని రోళ్లబోడు బీటులో, సిద్దవటం టౌన్ బీటుల్లో శుక్రవారం సాయంత్రం రెండు బృందాలు కూంబింగ్ నిర్వహించాయన్నారు. కూంబింగ్‌లో భాగంగా రోళ్లబోడు బీటులో 12 ఎర్రచందనం దుంగలు, సిద్దవటం టౌన్ బీటులో 14 ఎర్రచందనం దుంగలను పట్టుకోవడం జరిగి ందన్నారు. ఈ మేరకు ఎర్రచందనం దుంగలను నరకిన వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఫారెస్ట్ బీటు అధికారులు రాజశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్, హైమావతి, అటవీశాఖ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర భవిష్యత్తు నాశనం: మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్

**విశాలాంధ్ర- ప్రొద్దుటూరు:** రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నాశనం చేసి, రాష్ట్ర భవిశ్యత్తును ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాశనం చేస్తున్నాడని తెలుగుదేశం పార్టీ ఎన్నికల అబ్జర్వర్, పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. టీబీ రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి శాసనమండలి నిరుపయోగం అని చెప్పిన నేడు అక్రమంగా తమ అభ్యర్థులను గెలిపించాలని దొంగ ఓట్లు ఎక్కించడం ఎంత వరకు సమంజసం అన్నారు. అమరావతి రాజధానికి నాశనం చేసి నేడు 3రాజధానులు 3ప్రాంతాల అభివృద్ధి అంటూ నమ్మబలుకుతున్నాడని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ఈనెల 13వ తేదిన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగ యువత, విద్యావంతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చట్టసభల్లో మీ సమస్యలపై పోరాటం చేసే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని ఎన్నుకోవాలన్నారు. ప్రభుత్వంపైన వ్యతిరేకత ఎక్కువగా ఉండటంతో అధికార పార్టీ గెలుపుకోసం ఎన్నో కుట్రలు చేస్తుందని, అన్నింటిని తిప్పికొట్టి తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వీఎస్ ముక్తియార్, బచ్చలపుల్లయ్య, ఈవి సుధాకర్ రెడ్డి, నల్లబోతుల నాగరాజు, బాబుల్‌రెడ్డి, ఖలీల్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో జనసేన నాయకులు

**విశాలాంధ్ర-సిద్దవటం :** జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థి కోనేటి హరి వెంకటరమణకు మద్దతుగా దాసరి వినోద్ కుమార్, అవ్వారు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో మాధవరం గ్రామంలో నెల్లిమర్ల శివకృష్ణ ఆధ్వర్యంలో పొన్నవోలు కొత్తపల్లి గ్రామపంచాయతీలో, రెడ్డిపోగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో నేకనాపురం గ్రామంలో ప్రచారం నిర్వహించిన సిద్దవటం మండలం జనసేన పార్టీ ఇంచార్జ్ కొట్టే వెంకట రాజేష్. ఈ సందర్భంగా వైసీపీ మరియు టిడిపి పరిపాలన చూశారు ఒకసారి జనసేన పార్టీకి అవకాశం ఇవ్వమని ప్రజల్ని కోరామని, ప్రజల నుంచి సానుకూలంగా స్పందన రావడం మార్పుకు నాందిగా భావిస్తున్నామని కొట్టే రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి వినోద్ కుమార్ యువసేన, పసుపులేటి కళ్యాణ్, యోగేంద్ర, ఆవుల నాగరాజా మరియు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# కష్టాల కడలిలో కళింగర రైతు

- వెంటాడుతున్న తెగుళ్లు
అనుకూలించని వాతావరణం

**విశాలాంధ్ర-లింగాల:** ఆరుగాలం కష్టించే రైతన్నను ఏదో రూపంలో వైపరీత్యాలు వెంటాడుతూనే ఉన్నాయి. సాగు చేసిన పంట దిగుబడి సక్రమంగా ఇళ్లు చేరుతుందన్న నమ్మకం రైతులకు లేదు. అదుపులోకిరాని తెగుళ్లతో మరో వైపు వాతావరణం కూడా అనుకూలించకపోవడంతో కళింగర రైతులు కష్టాల కడలిలో ఎదురీదుతున్నారు. సీజన్ రావడంతో మండల పరిధిలో చాలా మంది రైతులు కళింగర పంట వేశారు. వేసవి సమయానికి దిగుబడి ఇళ్ల చేరే సమయానికి తెగుళ్లు దాపురించాయి. వేసవిలో కళింగరకాయలకు మంచి గిరాకి ఉంటుంది. స్థానికంఒగానే కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా కళింగరకాయలు ఎగుమతి చేస్తారు. ఈ ప్రాంత నేలలు కూడా కళింగర పంటకు మిక్కిలి అనుకూలిస్తాయి. కృష్ణాజలాలు అందుబాటులో ఉన్న కారణంగా సాగుకు నీటి సమస్య కూడా లేదు కానీ అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శని అన్న చందంగా కళింగర రైతు పరిస్థితి తయారైంది. వేసవిలో కళింగర కాయల వల్ల కాస్త ఆశించిన ఫలితం దక్కుతుందన్న ఆశలు అడియాశలయ్యాయి. సాగుకు లక్షలాది రూపాయలు వెచ్చించి దిగుబడి దశలో తెగుళ్లు సోకడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నాయి. కనీసం సాగుకు వెచ్చించిన పెట్టుబడి కూడా దక్కలేదని సాగు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. అదును పదును కలిసి రావడంతో మండలంలోని లింగాల, కర్నపాపయల్లె, ఇప్పట్ల, వెలిదండ్ల మరికొన్ని గ్రామాలలో రైతులు కళింగర పంట వేశారు. కానీ తెగుళ్లు రైతులు ఆశలు ఆవిరయ్యేలా చేశాయి. ఈ సందర్భంగా సాగు రైతులు మాట్లాడుతూ ఎకరాకు రూ.90నుంచి లక్షరూపాయల దాకా ఖర్చుచేశామన్నారు. ఈ ఏడాది కూడా వాతావరణం ప్రతికూలించడంతో తెగుళ్ల ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టినా అవి అదుపులోకి రాలేదని వారు వాపోయారు. సస్యరక్షణ చర్యల కోసం వేలాది రూపాయలు ఖర్చు చేసినా లాభంలేదన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ఎకరాకు రూ.60లు నష్టవచ్చినట్లు తాము అంచనా వేశామని రైతులు వెల్లడించారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన కళింగర రైతును ఆదుకోవాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయపార్టీల నాయకులు చొరవ చూపాలని రైతులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు రంగం సిద్ధం

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు

**విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం:** మండలంలోని గ్రామాల వారీగా గ్రాడ్యుయేట్‌లను ఓటు వేసి ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాన్ని పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు ఓటు ఉపయోగించుకునేందుకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల కేంద్రాన్ని బద్వేల్ ఆర్డీఓ పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి అన్ని రకాలు ఏర్పాటుచేసినట్లుగా మండల ఎన్నికల అధికారులు తహసీల్దార్ కిషోర్‌కుమార్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఈఓపీఆర్డి జాన్‌కెనడి, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలో గ్రాడ్యుయేట్ ఓట్లు 887ఓట్లు ఉన్నాయని వారికి ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వారికి ప్రత్యేక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటుచేశారని మండలంలో 87మంది ఉపయోగించుకున్నట్లు తెలిపారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

- పేదల జీవితాలలో వెలుగులు నింపేందుకు ప్రజా క్షేత్రంలో పురుడుపోసుకున్న పార్టీ...
- దేశచరిత్రలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రస్థానానికి ప్రత్యేకత - పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి.

**విశాలాంధ్ర-రాయచోటిటౌన్:** ప్రజల గుండెల్లో పుట్టి, విశ్వసనీయత, విలువలు, సిద్ధాంతాలుతో ప్రజాక్షేత్రంలో పురుడుపోసుకున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్ట్ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మహానేత వైఎస్ఆర్ అకాల మరణం తరువాత ఆయన లక్ష్యాలు, ఆశయాలును ముందుకు తీసుకెళ్లేందుకు,ప్రజల కోసం వైఎస్ జగన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించారన్నారు. జగన్ పోరాటపటిమే పన్నెండ్ల రాజకీయ ప్రస్థానానికి నిదర్శనమన్నారు.దేశ చరిత్రలోనే పార్టీ ప్రస్థానానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. ఒక ప్రాంతీయ పార్టీని స్థాపించి ఎన్ టి ఆర్, ఎంజిఆర్ , మమతా బెనర్జీ,కేజ్రీవాల్ ల తరహాలో అధికారం చేపట్టి ఆదర్శంగా, పారదర్శకంగా పాలన సాగిస్తూ ప్రజాభిమానాన్ని మెండుగా సీఎం జగన్ పొందారన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వ పాలన సాగుతోందన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దాదాపు 98 శాతానికి పైగా హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగన్ కు దక్కుతుందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాష్ట్రంలో కానీ, దేశంలో కానీ జగన్ పాలనలో పేదలకు అందినన్ని సంక్షేమ పథకాలు ఎవ్వరూ అందించలేదన్నారు. సచివాలయ, వాలంటరీ వ్యవస్థలు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే పాలన అందిస్తున్నారన్నారు. పేదలు, రైతులు,మహిళల సంక్షేమం, వారి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.జగన్ పాలనకు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారన్నారు.జగన్ అమలుచేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ప్రజల గుండెల్లో నిలిచిందన్నారు.పార్టీకి కష్ట నష్టాలలో తోడుగా ఉన్న ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 13 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు:ఎస్పీ

**విశాలాంధ్ర-కడప క్రైం :** జిల్లాలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి. ఎన్నికల నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి. ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. అభ్యర్థులు, ఓటర్లు, ఏజెంట్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అధికారి ఉత్తర్వులను తప్పనిసరిగా పాటించాలి. ఓటర్లు, ఏజెంట్లు, అభ్యర్థులు మొబైల్ ఫోన్స్, ఐ పాడ్, టాబ్స్ మరియు ఇతర ఎలెక్ట్రానిక్ వస్తువులు పోలింగ్ కేంద్రంలోనికి తీసుకువెళ్ళడానికి అనుమతి లేదు. ఎన్నికల నియమావళి ప్రకారం పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు ఎవరు గుంపులుగా ఉండకూడదు. ఎవరూ రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం, కవ్వింపు చర్యలకు పాల్పడటం చేయరాదు. డబ్బు, మద్యం, వస్తువులు ఎర చూపి ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రలోభాలకు పాల్పడరాదు. పోలింగ్ బూతు లోపల ఫోటోలు, వీడియోలు తీసి ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

శ్రీశ్రీశ్రీ వీర గంగమ్మ 7వవార్షికోత్సవం సందర్భంగా

## వైభవంగా తిరుణాల

**విశాలాంధ్ర-ఒంటిమిట్ట :** కడప జిల్లా రాజంపేట నియోజవర్గం ఒంటిమిట్ట మండలం సాలాబాద్ గ్రామ పంచాయతీ మలకాటపల్లి సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ వీర గంగమ్మ సప్తమ వార్షిక మహోత్సవం సందర్భంగా ప్రాత:కాలపు సేవ, పంచామృత అభిషేకము, అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో మహా నివేదన, దశవిధ హారతులు, తీర్థ ప్రసాద వితరణము వైభవంగా జరిగాయి. వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు ఘనంగా ఏర్పాటు చేశారు.

### అన్నప్రసాదాలు ఏర్పాటు చేసిన దాత

నల్లగొండ యాదరెడ్డి పోలుపుచ్చాగారి పల్లి వారి కుటుంబ సభ్యులు, చెర్లోపల్లి దామ సుబ్బలక్ష్మి. వెంకట శేషారెడ్డి సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. రాత్రి 9 గంటలకు పార్వతిపురం వారిచే భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రెండు గంటలకు బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు.

## చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రతి వారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, పేదల కడుపునింపడం తనకెంతో ఆనందాన్ని కల్గిస్తుందన్నారు. మానవ సేవయే మాధవ సేవ అని ప్రతి ఒక్కరు సహృదయంతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రారాజు, రమణ, ప్రసాద్, శివ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలోటిడిపి నేతలు

**విశాలాంధ్ర-సిద్దవటం :** రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి అసెంబ్లీ అభ్యర్థి బత్యాల చెంగల్రాయుడు ఆదేశాల మేరకు సిద్దవటం మండలం నందు మాచుపల్లి, సిద్దవటం గ్రామాల్లో ఇవాళ మండల టిడిపి శ్రేణులు ఇంటి ఇంటికి తిరుగుతూ టిడిపి పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి మద్దతు ఇవ్వలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దవటం మండల పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి దారపునేని దశరథ నాయుడు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, టిడిపి రాష్ట్ర బిసి సెల్ నేత కాదే శ్రీనివాసుల నాయుడు,సిద్దవటం టిడిపి నేత అతికారి వెంకట సుబ్బయ్య, పార్లమెంటరీ బిసి సెల్ ఉపాధ్యక్షులు కేతి బోయిన రాజశేఖర్, మాచిపల్లి టిడిపి నేతలు పిచ్చిరెడ్డి, శేఖర్‌రెడ్డి, చిన్న సుబ్బారాయుడు, రమణరెడ్డి, అధికార ప్రతినిధి కథితం రామ్మోహన్ నాయుడు, ఆడిటర్ పుత్తా శివానంద తదితరులుపాల్గొన్నారు.

# రామగోపాల్ రెడ్డిని గెలిపించాలి

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి రావడం చారిత్రాత్మక అవసర మని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని గాయత్రీ టవర్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు ఖాయమని వైకాపా నేతలు భయపడుతూ ఓటర్లను డబ్బుతో ప్రలోభాలు చేస్తున్నారని చెప్పారు. వాలంటరీల ద్వారా దొంగ ఓట్లు వేయించుకునే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. 20 సంవత్సరాలుగా నిస్వార్థంగా పార్టీలో సేవ చేసిన రామగోపాల్ రెడ్డిని పట్టభద్రులు గెలిపించి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. వైకాపా 4 ఏళ్ల పాలనతో చీకటి ఆంధ్రప్రదేశ్గా మార్చారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రామ్‌గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా నాలుగు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో అవినీతి అక్రమాలు పెట్రేగిపోయాయని ఈ ప్రభుత్వ తీరుపై నిప్పులు జరిగారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచి తీరాలన్న ఉద్దేశంతో జగన్ కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారని ఆరోపించారు. డబ్బుతో ఓటర్లను ప్రలోభాలు పెట్టిన వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థికి పట్టభద్రులు ఓట్లు వేసే పరిస్థితిలో లేరన్నారు. ఉక్కు పరిశ్రమ కు అతిగతి లేదని, హైకోర్టు ఏర్పాటుపై జగన్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కడప, బెంగళూరు రైల్వే మార్గానికి ఒక్క పైసా నిధులు కేటాయించలేదని ఎత్తిచూపారు. 13న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని రామ్ గోపాల్ రెడ్డి పట్టపద్రులను కోరారు.

## రక్తదానం మరొకరికి ప్రాణదానం

**విశాలాంధ్ర -వేంపల్లె:** రక్తదానం మరొకరికి ప్రాణదానమని ఆర్‌కెవ్యాలీ ఎస్ఐ రంగారావు అన్నారు. చక్రాయపేట మండలం మారెళ్లమడక సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ట్రిబుల్‌ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఇక్కడ నాలుగురోజుల పాటు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తనిల్వలు పుష్కలంగా ఉంటే ఆపదలో ఉన్న వారికి ఎంతో దోహదపడతాయన్నరు. శిబిరంలో సుమారు 50 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, సచివాలయ ఏఎన్ఎమ్ నవనీత, డాక్టరు రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా ఉచిత వైద్యశిబిరం

**విశాలాంధ్ర-కడప రూరల్ :** కడప నగరంలోని మెడికేర్ హాస్పిటల్‌లో నేడు ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని డాక్టర్ మహబూబ్ అలీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో రూ.2000 విలువ గల థైరాయిడ్, కొలెస్ట్రాల్, షుగరు, బీపీ లాంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్యం అందచేస్తామని డాక్టరో మహబూబ్ అలీ తెలిపారు. అలాగే ఉచిత వైద్యశిబిరానికి వచ్చిన వారందరికీ మందులు కూడా ఉచితంగా అందచేస్తామన్నారు. కావున ఈ ఉచిత వైద్య శిబిరాన్ని కడప నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్షేత్రాలయంలోని విద్యార్థులకు అన్నదానం

**విశాలాంధ్ర-కమలాపురం :** నగర పంచాయతీ పరిధిలోని కె. అప్పాయపల్లె సమీపంలోని చాత్రాలయంలో పుల్లగూర రామకృష్ణ సుబ్బలక్ష్మిల కుటుంబ సభ్యులు క్షేత్రాలయంలోని విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. వారి కుమారుడు పుల్లగూర సుబ్బరాయుడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం సభ్యులంతా సంతోషంగా ఉండాలని ప్రార్థన నిర్వహించి ఆ కుటుంబ సభ్యులపైన స్వామి దయానంద ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. అంతకుముందే క్షేత్రాలయంలోని విద్యార్థులు అన్నదాత సుఖీభవ అంటూ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పత్రిక విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ఎస్ఐ

**విశాలాంధ్ర కమలాపురం /వల్లూరు :** వల్లూరు మండలం అచ్చింత్రాయపల్లి గ్రామ సమీపంలోని మైదానంలో ప్రీమియర్ లీగ్ సెకండ్‌లీగ్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వల్లూరు సబ్-ఇన్స్పెక్టర్ విషువర్ధన్ తెలుగుదేశం మాజీ కార్యదర్శి కాశీభట్ల సాయినాథ్ శర్మ తనయుడు కాశిభట్ల మణికంఠ శర్మలు క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించారు. ఇరు జట్లకు శుభాకాంక్షలు తెలిపి క్రికెట్ క్రీడా (మ్యాచ్) ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలో గెలుపు ఓటమి సహజంగా తీసుకోవాలని క్రీడల వల్ల మానస ఉల్లాసం ఉత్సాహాలు ఏర్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ధనుంజయ, అశోక్, అచ్చింత్రాయపల్లి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ముందు జాగ్రత్తగా

# బ్రాందీ షాపులు మూత

**విశాలాంధ్ర-సిద్దవటం :** మండలంలో ఐదు చోట్ల ఉన్న బ్రాందీ షాపులు శనివారం సాయంత్రం మూతపడ్డాయి. ఈనెల 13వ తేదీ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ శనివారం సాయంత్రం 4 గంటలకు ఐదు బ్రాందీ షాపులకు ఎక్సైజ్ పోలీసులు వచ్చి షాపులను సీల్ వేశారు. జనవరి 26 రిపబ్లిక్ డే తర్వాత బ్రాందీ షాపులు ఎమ్మెల్సీ ఎలక్షన్ వల్ల మూతపడ్డాయి. బ్రాందీ షాపులు మూతపడతాయని ముందే తెలిసి కొందరు మందు ప్రియులు మద్యం బాటిల్ను కొని పెట్టుకున్నట్లు సమాచారం. ఈ విషయం తెలియక మరికొందరు మద్యం ప్రియులు బ్రాందీ షాపుల వద్దకు వచ్చి మూతపడ్డ షాపులను చూసి అవాక్కవుతున్నారు. రెండు రోజులపాటు మద్యం తాగకుండా ఎలా ఉండాలని కొందరు మందుబాబులు దిగులు పడుతున్నారు. ఎక్కడ బ్లాక్లో మద్యం బాటిల్స్ దొరుకుతాయి? ఎంత ఎక్కువకు అమ్ముతున్నారని మందుబాబులు కొందరు ఆరా తీసే పనిలో ఉన్నారు. ఈ రెండు రోజులు కల్లు తాగి కాలం గడపాలని మరి కొందరు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# విశాలాంధ్ర

## వైఎస్ఆర్ కడప జిల్లా

### పిడిఎఫ్ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి పోతుల నాగరాజులకు
## మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలి
#### ఉపాధ్యాయ పట్టభద్రులకు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర విజ్ఞప్తి

**విశాలాంధ్ర-కడప రూరల్ :** పశ్చిమ రాయలసీమ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు లను చట్ట సభలకు పంపడానికి మేధావి వర్గమైన ఉపాధ్యాయులు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి చట్టసభలకు పంపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. శనివారం ఆయన సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల మాట్లాడుతూ పిడిఎఫ్ అభ్యర్థులైన ఉపాధ్యాయ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి సీరియల్ నెంబర్ 3 పైన పట్టభద్రుల అభ్యర్థి పోతుల నాగరాజు సీరియల్ నెంబర్ 27 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేయడంతో పాటు తెలుగుదేశం పార్టీ తరపున పట్టణ నియోజకవర్గానికి పోటీలో ఉన్న భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డికి రెండో ప్రాధాన్యత ఓటు ఇవ్వాలని ఆయన ఓటర్లను పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నరహంతక పాలనకు చరమగీతం పాడటానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఈ ఎన్నికలు చంపపెట్టు కావాలని అన్నారు. ఉద్యమ నేపథ్యం కలిగిన వ్యక్తులను చట్టసభలకు పంపడానికి మేధావి వర్గమైన ఉపాధ్యాయులు పట్టభద్రులు ఆలోచించి మోసపు వాగ్దానాలతో వ్యాపారాలు చేసుకుంటూ ఓట్ల కోసం వస్తున్న వ్యాపారులను ఓడించి ఉద్యమ నేపథ్యమున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. 13వ తేదీ జరగబోయే పోలింగ్ ఉదయం 8 నుండి సాయంత్రం 4 వరకు జరగనుందని మేధావి వర్గమైన ఉపాధ్యాయులు పట్టభద్రులు ఉదయం ఏడు గంటల నుండి ఓటు వేయడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. చంద్రశేఖర్, కెసి బాదుల్లా, గంగా సురేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వలరాజు, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన గండిక్షేత్రం

**విశాలాంధ్ర-వేంపల్లె:** చక్రాయపేట మండలం మారెళ్లమడక పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం శనివారం భక్తులతో కిక్కిరిసింది. రెండో శనివారం కావడంతో స్థానికంగానే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చి వీరాంజనేయస్వామి వారిని దర్శించుకుని మొక్కుల తీర్చుకున్నారు. ఆలయ అధికారులు కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గండిక్షేత్రంలో నిర్వహించే నిత్య అన్నదాన థకానికి భక్తులు, దాతలు సహకరించాలని ఆలయ అధికారులు కోరారు.

## ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు

**విశాలాంధ్ర-వేంపల్లె:** శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఎన్నిలకు సంబంధించి స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్‌బూత్‌ను శనివారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మొత్తం మూడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. ఇందులో ఒకటి ఉపాధ్యాయులు మరో రెండు కేంద్రాలలో పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులు, పట్టభద్రులు వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట ఎస్ఐ తిరుపాల్‌నాయక్ ఉన్నారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించుకుందాం

**విశాలాంధ్ర-బద్వేల్ :** బద్వేలు మాజీ శాసనసభ సభ్యురాలు విజయమ్మ, యువనేత రితీష్ రెడ్డి ఆదేశాలు మేరకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌనిపురము సత్యమూర్తి రాజు, వడ్లపూడి నాగభూషణం, యూనిట్ ఇంచార్జ్ ఆలంగీర్, ప్రభలవీటి వెంకటసుబ్బయ్య, రమణయాదవ్ కలిసి బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని మెయిన్ బజారు, అమ్మవారిశాల వీధి, చాకలివీధి, పప్పులవీధి పట్ట బద్రులు అయిన ఓటరు మహాశయులను కలిసి కరపత్రాన్ని అందించి పశ్చిమ రాయలసీమ పట్టుభద్రుల తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామ గోపాల్ రెడ్డికి మొదటి (1) ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## మెగా మెడికల్ క్యాంపు ప్రారంభం

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** కొవ్వూరు రమేష్‌రెడ్డి ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును కొవ్వూరు రమేష్ రెడ్డి మనువడు కొవ్వూరు సయేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కొవ్వూరు రమేష్‌రెడ్డి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో లివర్ మరియు జనరల్ బాడీ చెకప్‌పై మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేయడం ఎంతో హర్శనీయం అన్నారు. కొవ్వూరు రమేష్‌రెడ్డి మాట్లాడుతూ తనకు 2002లో లివర్ ట్రాన్స్‌పరెంట్ కోసం ఢిల్లీ, బాంబే, కలకత్త, చెన్నై ప్రాంతాలకు తిరిగానని చివరకు హైదరాబాద్‌లోని గ్లోబల్ ఆసుపత్రిలో లివర్ ట్రాన్స్‌పరెంట్ చేయించుకున్నానని తెలిపారు. స్వప్న అనే అమ్మాయి బ్రెయిన్‌డెడ్ కావడంతో ఆ అమ్మాయికి చెందిన లివర్‌ను డాక్టర్లు తనకు వేయడం జరిగిందన్నారు. లివర్ ట్రాన్స్‌పరెంట్ జరిగి 21సంవత్సరాలు గడిచిందన్నారు. అప్పటి నుండి స్వప్న పేరుపై చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా ప్రొద్దుటూరు నుండి తిరుమలకు, తిరుమల నుండి విజయవాడ కనకదుర్గమ్మ గుడికి పాదయాత్ర చేశానని తెలిపారు. ప్రతి మార్చి 11వ తేది లివర్ మరియు జనరల్ చెకప్‌పై మెడికల్ క్యాంపు ఏర్పాటుచేసి రక్తపరీక్ష, ఈసీజీ, ఎక్స్‌రే మరియు ఉచితంగా మందులను అందిస్తున్నామని తెలిపారు. అలాగే మెడికల్ క్యాంపులో చెకప్ చేయించుకునే వారికి మధ్యాహ్న భోజనం వసతిని ఏర్పాటు చేశానని తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్‌లో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి చెందిన డా.ధర్మేష్ కశ్యప్, డా.వై.వి భార్గవ్, ప్రొద్దుటూరు ప్రియభావన ఆసుపత్రికి చెందిన సీహెచ్ ఉమామహేశ్వరరెడ్డి, డా.హరిప్రియ పాల్గొన్నారని, దాదాపు 300మంది మెగా మెడికల్‌క్యాంప్‌లో పాల్గొన్నారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొవ్వూరు జయమ్మ, వై.వనజారెడ్డిలు పాల్గొన్నారు.

## మాకు న్యాయం చేయాలి
### రాయల పంతులపల్లె గ్రామస్తులు

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** మున్సిపాలిటికి చెందిన మురికి కాలువతో పాటుగా మా సొంత స్థలం రెండు అడుగులను దౌర్జన్యంగా ఆక్రమణ చేసిన మాజీ ఎమ్మెల్సీ షేక్ హుస్సేన్, ఆయన అనుచరులు తీసుకున్నారని స్థానిక వైసిపి కన్వీనర్ ఎం.వి ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు. శనివారం రాయల పంతుల పల్లెలో ఆ స్థలం వద్ద జెసిబితో కాలువ తీస్తుండగా అడ్డుకున్నామన్నారు. అయినప్పటికీ వారు మా వాదనను వినకుండా కాలువ తీశారని ఆరోపించారు. గత కొన్ని సంవత్సరాలుగా మురికినీరు పోయేందుకు కాలువ ఉండేదన్నారు. ఆ ఇదివరకటి ఉన్న కాలవను పూర్చి వేసి మరో రెండు అడుగుల స్థలాన్ని ఆక్రమించుకొని అదే ప్రాంతంలో మరోచోట కాలువ తీశారని ఆరోపించారు. ఈ విషయం జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లకు దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు. కాగా ఇదే విషయంగా స్థానిక ఎమ్మెల్యేను కూడా కలిసి వివరిస్తామని తెలిపారు. కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే మాకు న్యాయం చేయాలని జిల్లా అధికారులను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కలూరు బాలగురప్ప, ఏలూరు సుబ్బరాయుడు, అశోక్, ఎం.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ షేక్ హుస్సేన్ వివరణ అడగగా నాకున్న పట్టాలో 25 సెంట్లు మాత్రమే తీసుకుంటాను. వారి భూమిని ఒక ఇంచ్ కూడా నేను తీసుకోనని వివరణ ఇచ్చారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీకి పరాజయమే:రాచమల్లు

**విశాలాంధ్ర-ప్రొద్దుటూరు:** ఈనెల 13వ తేదిన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీకి పరాజయం తప్పదని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఎద్దేవా చేశారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై ప్రతిపక్షాల విమర్శలు చేయడం అనవాయితీ అని, అయితే విమర్శలు కూడ సహేతుకంగా ఉండాలని అబద్ధాలు వల్లించి చంద్రబాబు మెదలు టీడీపీ నాయకులు వైసీపీ దొంగ ఓట్లు ఎక్కించుకుంటున్నారని అర్థంలేని విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రజలలో విశ్వాసం లేక గెలవలేక పోతున్నామనే చింతనతో చంద్రబాబు టీడీపీ నాయకులు ప్రభుత్వంపై బురదజల్లుతున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిందన్నారు. నాడు-నేడు ద్వారా విద్యాలయాలను దేవాలయాలుగా మార్చడమే కాకుండా ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిందని అన్నారు. 14సంవత్సరాలు అధికారంలో ఉన్న చంద్రబాబు ఏనాడైన పాఠశాలల అభివృద్ధి ఒక్క పైసా నిధులను కేటాయించలేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ దొంగ ఓట్లు ఎక్కించుకున్నారని, పోలీసులను అడ్డుపెట్టుకొని గెలవాలనుకోవడం ఇలాంటి మాటలు చంద్రబాబు మాట్లాడటం చూస్తుంటే విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహించాలన్నదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం అన్నారు. ఈనెల 13వ తేదిన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేశారెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, రమణ, సూరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు
### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి విఎస్ ముక్తియర్

**విశాలాంధ్ర - కమలాపురం :** ప్రొద్దుటూరు పట్టణం వైసిపి నాయకులు పెట్టిన అక్రమ కేసులో 10 రోజులు స్థానిక కమలాపురం సబ్ జైల్లో శనివారం ఉదయం విడుదలైన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు - టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి వి ఎస్ ముక్తియర్, టిఎన్‌టియు సి కడప జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ పేర్కొన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో 33 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ మరియు టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు కుతుబుద్దీన్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో ప్రచారం నిర్వహించుకుంటుండగా అదే వార్డ్ లోని కొంతమంది వైసిపి నాయకులు టిడిపి నాయకుల పై అసభ్యకరంగా ప్రవర్తించి, ఘర్షణ వాతావరణం సృష్టించారు. ఇది ఏంటని ప్రశ్నించిన టిడిపి నాయకుల పై దాడి చేసి అక్రమ కేసు పెట్టి జైలుకు పంప్పారు. 10 రోజులు కమలాపురం సబ్ జైలు లో ఉండి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొద్దుటూరు టిడిపి నాయకులు విఎస్ ముక్తియర్ చొరవతో బెయిల్‌పై విడుదలయ్యారు. అనంతరం పొద్దుటూరు టిడిపి నాయకులు,కార్యకర్తలు కలిసి ప్రొద్దుటూరు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు,అలీ షేర్,దేశంరెడ్డి, కల్లమళ్ళ సర్పంచ్ బాబు, బాబాఫ్రక్రుద్దీన్,మస్కట్ అబ్దుల్, పెట్రోల్ బంకు హరి, ఐటీడీపి రెహమాన్, ప్రొద్దుటూరు మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్:సర్పంచ్

**విశాలాంధ్ర- ఒంటిమిట్ట :** దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయనివిధంగా సంక్షేమ పథకాలు సృష్టించి భారతదేశానికి ఆదర్శమైన జగన్ మోహన్‌రెడ్డి పాలనను అన్ని రాష్ట్రాలు ఆంధ్రరాష్ట్రాన్ని దిక్సూచిగా చేసుకొని పాలన చేస్తున్నాయని ప్రతి ఒక్కరూ జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వైసీపీ యువ నాయకులు, కొండమాచుపల్లె సర్పంచ్ శివ నారాయణ అన్నారు. శనివారం ఒంటిమిట్ట మండలంలోని కొత్త మాధవరం గ్రామ పంచాయతీలో కొండమాచుపల్లె గ్రామ పంచాయ తీలో గ్రాడ్యుయేట్ల ఓటర్ల ఇంటింటికి తిరిగి వైసీపీ అభ్యర్థికి ఓటు వేయాలని విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రానికి 13లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిదేశానికే ఆదర్శమని ఇలాంటి ముఖ్యమంత్రిని 30ఏళ్లు సీఎంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ఎమ్మెల్సీని గెలిపించాలి

**విశాలాంధ్ర-పోరుమామిళ్ల :** ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి పోరుమామిళ్లలోని శ్రీ చైతన్య స్కూల్, శ్రీ వెంకటేశ్వర స్కూల్, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, దత్తసాయి జూనియర్ కళాశాల, మహర్షి స్కూల్లో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ కౌన్సిల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని వెన్నపూస రవీంద్రారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, జేకే, బాబు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

### కెఎస్ఆర్ఎం కళాశాల వ్యాయామకారునికి
## గోల్డ్ మెడల్ ప్రదానం

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** మహారాష్ట్రలోని (యావత్మాల్)లో జవహర్లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో ఇటీవల మార్చి (3 -5)వ తేదీలలో అంతర్జాతీయ సిస్టోబాల్ ఛాంపియన్షిప్-2023 పోటీలలో భారత్ వర్సెస్ బంగ్లాదేశ్ జట్ల మధ్య హోరాహోరీగా జరిగిన ఈ క్రీడా పోటీలలో కెఎస్ ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో వ్యాయామ అధ్యాపకులుగా పనిచేస్తున్న వంశీ నాయక్‌కి ప్లేయర్ గా గెలుపొందినందుకు గాను బంగారు పతకం కైవసం చేసుకున్నట్లు కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ విఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) స్పందిస్తూ చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో సిస్టోబాల్ ఛాంపియన్షిప్ పోటీల్లో ప్లేయర్‌గా గెలుపొంది బంగారు పతకం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులో కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అదేవిధంగా భారతదేశానికి ఉత్తమ సేవలు అందించాలని, ప్రశంసలు కురిపించారు. అనంతరం కళాశాల యాజమాన్యం, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, విభాగాల హెచ్ఓడి లు, డీన్లు, ఫిజికల్ డైరెక్టర్ నారాయణ, కళాశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన వంశీ నాయక్‌కి అభినందనలు తెలియజేశారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కడప నియోజకవర్గ పరిశీలకులు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నజీర్ అహ్మద్‌తో కలిసి కడప అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి విఎస్ అమీర్ బాబు నగరంలోని 14 డివిజన్ ప్రకాష్ నగర్ క్లస్టర్ నందు ఇంచార్జి ఆమూరి బాలదాసు ఆధ్వర్యంలో ఎన్నికలలో పోటీ చేస్తున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నజీర్ అహ్మద్ అమీర్ బాబు మాట్లాడుతూ. ఉద్యోగుల వయోపరిమితి 62 సంవత్సరాలకు పెంచి పట్టభద్రులకు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లేకుండా చేశారని గంజాయి హెరాయిన్ మత్తు పదార్థాలకు యువతను బానిసలను చేసి జగన్మోహన్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నారని రాష్ట్ర ప్రజలను బ్యాంకులకు తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో ఉండే పరిస్థితి కల్పించారని చంద్రబాబు నాయుడు నాయకత్వం రాష్ట్రానికి అవసరం అని కావున ఎమ్మెల్సీ ఎన్నికలలో భూమిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించి జగన్ ప్రభుత్వానికి స్వస్తి పలకాలన్నారు. టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ రెహమాన్, జిల్లా కార్యనిర్వ కార్యదర్శి బుర్రి రెడ్డయ్య యాదవ్, క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వరప్రసాద్, చీమకుర్తి బాబు, విద్యసాగర్ పాల్గొన్నారు.

## పెన్షనర్స్ సమస్యలు తొలగిస్తాం:ఎమ్మెల్యే

**విశాలాంధ్ర -కడప :** కడప జిల్లా పెన్షనర్స్ తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి కమలాపురం శాసన సభ్యులు రవీంద్రనాథ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించి రాబోవు శాసనసభ సమావేశాల్లో, ప్రభుత్వానికి విన్నవించి, పరిష్కరించుటకు కృషిచేస్తామని, ఆర్థిక పరంకాని సమస్యలను వెంటనే నెరవేర్చే ప్రయత్నము చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పెన్షనర్స్ సంఘ కార్యదర్శి రామమూర్తి నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగముని రెడ్డి తెలిపారు. కార్యనిర్వాహక కార్యదర్శి బాల ఎల్లారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, సత్యరాజు పాల్గొన్నారు.

## రామకృష్ణారెడ్డి గెలుపు చారిత్రక అవసరం: కుంచం

**విశాలాంధ్ర -పులివెందుల:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి స్వతంత్ర అభ్యర్థి వెన్నపూస రామకృష్ణారెడ్డి గెలుపు చారిత్రక అవసరమని రాయలసీమ రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు కుంచం వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయన్నారు. వీటి పరిష్కారం కోసం తాను మహోద్యమం చేపట్టానన్నారు. సీమవాణి మండలిలో వినిపించాలంటే మనకు సమర్థవంతమైన నాయకుడు అవసరముందన్నారు. ఇందుకు స్వతంత్ర అభ్యర్థి రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్సీ గెలిపించేందుకు తాను సంపూర్ణ మద్దతు ప్రకటించానన్నారు. ఈ మేరకు రామ కృష్ణారెడ్డి గెలుపు కోసం కృషి చేస్తున్నానన్నారు. రామకృష్ణా రెడ్డిని పట్టభద్రులుఎమ్మెల్సీగా గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు.

## రవీంద్రారెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

**విశాలాంధ్ర-పులివెందుల టౌన్:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి గెలుపు కోసం శనివారం వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ మేరకు పట్టణంలోని శ్రీనివాస థియేటర్ తదితతర ప్రాంతాలలో రవీంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఓటర్లను అభ్యర్థించారు. రవీంద్రారెడ్డి గెలుపు చారిత్రతక అవసరమని వారు తెలిపారు. సోమవారం జరిగే శాసన మండలి ఎన్నికలలో రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, అంకాలమ్మగుడి చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, పౌరసరఫరాశాఖ రాష్ట్ర డైరెక్టరు హాలు గంగాధర్‌రెడ్డి, కో ఆప్షన్‌మెంటరు దాసరి చంద్రమౌళితో పాటు పట్టణ పరిధిలోని కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలి

**విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :** నగరంలోని 44డివిజన్ పరిధిలోని నభికోట, కాగితలపెంట, బాలాజీనగర్, తదితర ప్రాంతాలలో స్థానిక టీడీపీ డివిజన్ ఇంచార్జ్ ఖాజాపీర్ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలసి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఖాజాపీర్ ప్రచారంచే పట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి యువతకు చేసింది శూన్యమని, వారిని నమ్మించి నట్టేట ముంచాడని, పేద ముస్లింలకు దుల్హన్ పథకం ప్రవేశపెట్టి లేనిపోని ఆంక్షలు విధించడం చాలా దారుణమన్నారు. యువతకు ఉపాధి లేదని, ప్రతి సంవత్సరం జాబు కాలండర్ ఇస్తానని నిరుద్యోగ భృతి వారికి దూరం చేశాడని ఒకే ఒక్క ఛాన్స్ అని జగన్మోహన్ రెడ్డిని నమ్మి నిరుద్యోగులు మోసపోయారని రాబోయే రోజులలో ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు యువతకు ఆదర్శమని తప్పకుండా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలుపుకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన ఓటర్లను కోరారు.

## వైసీపీ నాయకుల నాయకుల విస్తృత ప్రచారం

**విశాలాంధ్ర-కాశినాయన :** నాయన పల్లి, ఆకుల నారాయణపల్లి, చెన్నవరం, వరికుంట్ల, బాలాయపల్లి, గంగనపల్లి పంచాయతీల నందు ప్రచార కార్యక్రమంలో పాల్గొని పశ్చిమ రాయలసీమ పట్టుభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని శ్రీ అవధూతకాశినాయన మండల వైసీపీ అధ్యక్షులు నల్లేరు విశ్వనాథ్ రెడ్డి, శ్రీ అవధూత కాశినాయన మండలం జడ్పీటీసీ దేవసాని సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో బోయిల్ల ఓబుల్‌రెడ్డి, గోగులమూరి శేషారెడ్డి, బసిరెడ్డి భాస్కర్ రెడ్డి, దేవసాని పెద్ద సత్యనారాయణ రెడ్డి, బద్వేల్ జయరామి రెడ్డి, వేమిరెడ్డి దుగ్గి రెడ్డి, రవీంద్రా రెడ్డి, కొరివిరాఘవ రెడ్డి, శంకరయ్య, లక్ష్మయ్య, కృష్ణారెడ్డి, కొరివి రామకృష్ణారెడ్డి, జయరామి రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, బాలిరెడ్డి, ఆకుల నారాయణ పల్లి నాగి రెడ్డి, చెన్నవరం రామకృష్ణారెడ్డి, మాబు, రామ సుబ్బారెడ్డి, పెద్ద బాదరయ్య, బాలాయపల్లి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, వెంకటరామిరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, వెంకట్ రెడ్డి,బాలకృష్ణారెడ్డి, ఓబుల్ కొండారెడ్డి, నారాయణరెడ్డి, గంగనపల్లి, శివశంకరరెడ్డి, రమణా రెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**విశాలాంధ్ర - వల్లూరు :** యువకులకు క్రీడలు ఎంతో అవసరమని, క్రీడల వల్ల మానసికొల్లాసం కలుగుతుందని వల్లూరు ఎస్సై విష్ణువర్ధన్ అన్నారు. శనివారం మండలంలోని అక్కింతరాయపల్లి ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఎస్సై విష్ణువర్ధన్, తెలుగుదేశం పార్టీ నేత కాశిభట్ల సైనా శర్మ తనయుడు, కాశీభట్ల మణికంఠ శర్మ ట్రాస్ వేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఇరుజట్లకు శుభాకాంక్షలు తెలిపి మ్యాచును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు అందరూ క్రీడా స్ఫూర్తితో ఆడి బహుమతులు గెలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు

**విశాలాంధ్ర-పులివెందుల:** పులివెందుల పట్టణ పరిధిలోని శిల్పారామంలో ఆదివారం సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు పరిపాలనాధికారి సుధాకర్ వెల్లడించారు. వారాంతపు కార్యక్రమాలల్లో భాగంగా సాయంత్రం 5.30నుంచి రాత్రి 8గంటల వరకు పులివెందుల రాజా కళానిలయం ఆధ్వర్యంలో శ్రీరాజా డ్యాన్స్ మాస్టర్ నేతృత్వంలో చిన్నారుల క్లాసికల్, జానపద , వెస్టర్న్ నాట్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విశాలాంధ్ర

# అన్నమయ్య జిల్లా

## అరాచక పాలనను అంతమొందించేందుకే అఖిల పక్షం మద్దతు : బత్యాల

విశాలాంధ్ర-రాజంపేట : రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించేందుకే అఖిలపక్ష పార్టీలతో మద్దతు తీసుకోవడం జరిగిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి బత్యాల చంగల్ రాయుడు తెలియజేశారు. శనివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష నాయకులతో కలిసి విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు వైసీపీ దుర్మార్గ పాలనను అంతమొందించేందుకు అఖిలపక్ష పార్టీల మద్దతు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఐదు శాసనమండలి ఎన్నికలకు సంబంధించి సిపిఐ, సిపిఎం వారి అనుబంధ సంఘాలు, కార్మిక సంఘాలు, కాంగ్రెస్ పార్టీ మద్దతుతో టిడిపి బలపరుస్తున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని.. అలాగే పిడిఎఫ్ అభ్యర్థులుగా బరిలో నిలుస్తున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి మరియు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు లకు రెండవ ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. పిడిఎఫ్ అభ్యర్థులను బలపరుస్తున్న ఉద్యోగ-ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి, కార్మిక సంఘాలు మొదటి ప్రాధాన్యత ఓటును పిడిఎఫ్ అభ్యర్థులకు వేసి రెండవ ప్రాధాన్యత ఓటును టిడిపి అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డికి వేయాల్సిందిగా సూచించారు. ఓటుకు రూ 5 వేలు నుంచి రూ 15 వేలు వరకు డబ్బులు పంచుతూ ధన బలంతో, దురహంకారంతో విర్రవీగుతున్న అధికార పార్టీ అరాచకాలను మండలి ఎన్నికలతో తరిమికొట్టాలని రానున్న 2024 ఎన్నికలకు నాంది పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఎస్ రాయుడు, శివరామకృష్ణదేవరా, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సర్వేపల్లి నరసింహ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, పట్టణ యువ నాయకులు చింతల హరీష్ కుమార్, మందపల్లి శ్రీనివాసులు, కాంగ్రెస్ నాయకులు అత్తింజేరి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర విజయవంతం

విశాలాంధ్ర-మదనపల్లె: నిమ్మనపల్లి సర్కిల్లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆర్జే వెంకటేష్ విలేకరుల ఆయన మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పట్ల నారా లోకేష్ స్పష్టమైన హామీలు ఇవ్వడం జరిగిందని ముఖ్యంగా మదనపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన మదనపల్లి జిల్లా చేయడం ఆసియాలోనే పెద్దదైన మదనపల్లి టమేటా మార్కెట్ ని అధికారంలోకి వచ్చిన వెంటనే దత్తత తీసుకుంటానని ప్రకటించడం టమాటో కచప్ ఫ్యాక్టరీలను నిర్మిస్తానని చెప్పడం టమేటా రైతులలో ఆత్మవిశ్వాసం పెంపొందిందని తెలియజేశారు . సీటీఎంలో పాదయాత్ర సందర్భంగా 500 కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా వేసిన శిలాఫలకంలో పై విషయాలను లిఖితపూర్వకంగా వేయడం చాలా గొప్ప విషయమని గతంలో ఎన్నడూ లేని విధంగా లోకేష్ పాదయాత్రకు జనం పోతారని మదనపల్లి పట్టణ ప్రజలందరూ రోడ్ల మీదకు వచ్చి పాదయాత్రను తిలకించాలని చెప్పారు.

## ఏఐటీయూసీ ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-చిట్వేలి : చిట్వేలి మండలంలో ఏఐటీయూసీ అనుబంధముగా ఆటో యూనియన్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. రైల్వే కోడూరు ప్రధాన కార్యదర్శి మాదరాజు గంగాధర్. సీపీఐ చిట్వేల్ మండల కార్యదర్శి తిప్పన ప్రసాద్ ఆటో కార్మికుల సమస్యల పైన చర్చించడం జరిగింది. ఏఐటీయూసీ అనుబంధ సంఘముగా చిట్వేలి మండలంలో ఏర్పాటు చేయడం జరిగింది. చిట్వేలి ఆటో యూనియన్. గౌరవ అధ్యక్షులుగంగాధర్ గౌరవ సలహాదారుడుగా ప్రసాద్ ఆటో యూనియన్అధ్యక్షుడు వెంకటేశ్వర్లు. ఆటో యూనియన్ మండల కార్యదర్శిగా తిప్పన మని.ఆటో యూనియన్ సహాయ కార్యదర్శిగా. లక్ష్మీ నరసయ్య నూతన కమిటీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఆటో కార్మికులు మరియు వ్యవసాయ కార్మిక సంఘం రైల్వేకోడూరు కార్యదర్శి కేశం ప్రసాదు మరియు సిపిఐ చిట్వేలి మండల సహాయ కార్యదర్శిసి సామా గంగయ్య పాల్గొన్నారు ఆటో కార్మికుల సమస్యల పైన పనిచేయడం జరుగుతుందని తెలిపారు. ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వ అధికారులకు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం మార్గాలు చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డీజిల్ పెట్రోల్ ధరలు పెరిగినప్పుడు ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులకు లోనవుతున్నారని. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఆటో కార్మికులకు లైసెన్సులు మంజూరు చేయాలని పోలీస్ అధికారులు ఆటో స్టాండ్ ఏర్పాటుకు సహకరించాలని ఆటో కార్మికులకు ప్రభుత్వం అందించాలని కోరారు. ఆటో కార్మికుల సమస్యల పైన ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

విశాలాంధ్ర-రామాపురం : ఏప్రిల్ 3 నుంచి జరగబోయే ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షామీర్ భాష అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండవాండ్ల పల్లి నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షల సమయంలో తమ పిల్లల పట్ల తీసుకోవలసిన జాగ్రతల గురించి తల్లిదండ్రులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పిల్లలను సెల్ ఫోన్, టీవీలకి దూరంగా ఉంచాలనీ పరీక్షల సమయంలో పిల్లలకు పనులు చెప్పకూడదు అన్నారు. పిల్లలు ఎండలో తిరగకుండా జాగ్రత్త వహించాలను మజ్జిగ, నిమ్మరసం వంటి ద్రవ పానియాలు ఎక్కువగా పిల్లలకు అందించాలను తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలు ఒత్తిడికి గురికాకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందనియన్నరు. పిల్లలను వేకువజామున లేపి చదివించాలనీ వీటితో పాటుగా ఇప్పటి వరకు జరిగిన పరీక్ష లలో వచ్చిన మార్కులను తెలియజేసి పిల్లవాడి పురోగతిని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు (ఇంగ్లీష్ ), రంగారామానుజం (గణితం), ప్రవీణ్ కుమార్ రెడ్డి (ఫిజికల్ సైన్స్), వెంకటరమణ రాజు (జీవశాస్త్రం) వాణి (తెలుగు), యునస్ (హిందీ), ఆంజనేయులు భోదనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామా పెద్దిరెడ్డి కుటుంబం:ఎంపిపి

విశాలాంధ్ర-కలికిరి(పీలేరు):విశాలాంధ్ర-పీలేరు:-అభివృద్ధికి చిరునామా పెద్దిరెడ్డి కుటుంబమని కలికిరి ఎంపీపీ వేంపల్లి నూర్జహాన్ వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగలంలో పెద్దిరెడ్డి కుటుంబం పై అసత్య ప్రచారాలు చేయడం తప్పుడు మాటలు చెప్పడం అభివృద్ధి లేదంటే సవాలు చేయడ సమంజసం కాదని, పెద్దిరెడ్డి కుటుంబం పై మాట్లాడే అర్హత నారా లోకేష్ కి లేదని ఈ సందర్భంగా తెలిపారు. విద్యా వ్యవస్థలో ఎనలేని మార్పులు చేపట్టి నాడు నేడు కింద పనులు చేపట్టి ఎప్పుడు ఎక్కడ ఎన్నటోడు లేని విధంగా అభివృద్ధి జరిగిందని,గ్రామస్థాయిలో పరిపాలన సాగించాలని ఉద్దేశంతో సచివాలయం ఏర్పాటు చేయడం రైతు భరోసా కేంద్రాలు రైతుకు అనుగుణంగా చేయడం ఇవన్నీ అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి, కలసి సవాల్ విసిరారని ఆ సవాలకు మీరు సిద్ధమా అంటున్న యమ్ పి పి నూర్జహాన్ అన్నారు.

## లోకేష్ పాదయాత్రకు మండలంలో బ్రహ్మరథం

**పాదయాత్రను చూడటానికి రోడ్లకు ఇరువైపులా జనం - మిట్స్ కళాశాల వద్ద నారా లోకేష్ విద్యార్థులతో మాటా మంచి ఎన్నికల కోడ్ సందర్భంగా పాదయాత్ర తాత్కాలికంగా నిలిపివేత**

విశాలాంధ్ర-మదనపల్లి:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అయిన యువ కెరటం నారా లోకేష్ కు తంబళ్లపల్లె నియోజకవర్గం ప్రజలు నీరాజనం పలికారు. యువగలం పాదయాత్రలో భాగంగా శనివారం 41వ రోజు అంగళ్లు సమీపంలోని చేనేత నగర్ క్యాంపు కార్యాలయం నుంచి లోకేష్ పాదయాత్ర ప్రారంభించి కంటే వారిపల్లెవరకు సాగింది. తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్, రాజంపేట పార్లమెంటరీ టిడిపి అభ్యర్థి గంట నరహరి, కురబలకోట బీసీ సెల్ అధ్యక్షులు వైజి సురేంద్ర యాదవ్, సూరిలతో పాటు వేలాదిగా టిడిపి అభిమానులు కార్యకర్తలు నాయకులు నారా లోకేష్ పాదయాత్రలో పాల్గొన్నారు. మహిళలు అడుగడుగునా హారతులతో నీరాజనాలు పలికారు. పాదయాత్ర పొడవునా జనం రోడ్లకు ఇరువైపులా, భవనాలపై నిలబడి చేతులు ఊపుతూ అభిమానం చూపుతూ తమ సంఘీభావం తెలిపారు. దారి పొడవునా కార్యకర్తలు, నాయకులు, మహిళలు పూలు జల్లారు. వైసిపి కురబలకోట ఎంపీపీ దస్తగిరి ఇంటి మీద నుంచి పలువురు వైసిపి జెండాలు ఊపుతూ కేకలు వేయడంతో టిడిపి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేసి వారితో వాగ్వివాదానికి దిగారు. పోలీసులు కల్పించుకుని ఇరువర్గాలను నచ్చజెప్పేద్దాం తో వివాదం సిద్దిమలిగింది. అనంతరం స్థానికంగా ఉన్న పలువురు బాధితులు లోకేష్ ను కలిసి సమస్యలను వివరించడంతో పాటు వినతిపత్రాలు సమర్పించారు. మిట్స్ కళాశాల వద్దకు చేరుకోగానే విద్యార్థులు కరచాలనం చేయడానికి బారులు తీరి ఎగబడ్డారు. వారితో మాటమంతి కలిపి ముచ్చటించారు. వైకాపా నేతల అరాచకాలతో సామాన్యులు భయభ్రాంతులకు గురవుతున్నారని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే వైసిపి నేతలకు కళ్లెం వేస్తానని కంటే వారి పల్లి క్యాంపు వద్దకు చేరుకున్నారు. ఎన్నికల కోడ్ సమీపిస్తుండడంతో తిరిగి నియోజకవర్గాన్ని వదిలి వెనితిరిగి వచ్చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మలపల్లి మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్, పార్లమెంట్ అభ్యర్థి గంట నరహరి, తెలుగు యువత నాయకులు సుదర్శన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్, పది పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలి:కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఇంటర్ మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పగడ్బందీగా ప్రశాంతంగా నిర్వహించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ అధికారులు, పోలీసులను ఆదేశించారు.శనివారం విజయవాడ లోని రాష్ట్ర సచివాలయం నుంచి ఇంటర్మీడియేట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు మరియు సంబంధిత అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, డిఆర్ఓ సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పగడ్బందీగా నిర్వహించాలన్నారు. మార్చి 15 నుండి ఏప్రిల్ 04 వ తేదీ వరకు ఇంటర్ మీడియట్, ఏప్రిల్ 3నుంచి 18 వతేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అత్యంత పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలన్నారు. పరీక్షలలో ఎటువంటి మాస్ కాపీలు జరగకుండా ఫ్లేయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లను నియమించాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎంలను ఏర్పాటు చేసి 108 వాహనం అందుబాటులో ఉంచాలన్నారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు లా అండ్ ఆర్డర్ తప్పక పాటించాలన్నారు

### 52 పరీక్షా కేంద్రాలలో

జిల్లాలో మొత్తం 52 పరీక్షా కేంద్రాల కు గాను ఇంటర్ మొదటి సంవత్సరం 13934 మంది, రెండవ సంవత్సరం14446 మంది, మొత్తం 28380 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఇంటర్ పరీక్షలలో ఎటువంటి అవకతవకలు జరగకుండా 10 మంది సిట్టింగ్ స్క్వాడ్, 4 ఫ్లేయింగ్ స్క్వాడు,ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఎస్ హెచ్ ఓ( స్టేషన్ హౌస్ ఆఫీసర్లు) పోలిస్ స్టేషన్ నుంచి ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్టు తో పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు.

### ఏప్రిల్ 3నుంచి 18 వరకు పది పరీక్షలు

ఏప్రిల్ 3నుంచి 18 వతేదీ వరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో 123 పరీక్ష కేంద్రాల్లో 11249 మంది బాలురు, 11146 బాలికలు మొత్తం22395 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయడం జరుగుతుందన్నారు. ఉదయం 9:30 నుంచి 12:45 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పగడ్బందీగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

## కోడ్ ఉల్లంగించిన టిడిపి నాయకులపై కేసు

విశాలాంధ్ర-మదనపల్లి: ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన మదనపల్లి లోని టిడిపి నాయకుల పై ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ హరిహర ప్రసాద్ కథనం మేరకు వివరాలు.. మదనపల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో భాగంగా శుక్రవారం మదనపల్లి కు వచ్చారు. ఆయన రాక సందర్భంగా రోడ్ల, ప్రక్కన ప్రధాన కూడళ్లలో టిడిపి నాయకులు బ్యానర్లు కట్టి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ అమలు చేసిన ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారని పలువురు నేతలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు

## స్పందన కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈనెల 13న జిల్లాలో జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో సోమవారం స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ శనివారం తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి.. స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్ కు రావద్దని జిల్లా కలెక్టర్ గిరీష ప్రకటనలో తెలిపారు చేశారు.

## భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-నందలూరు :: శాసనమండలిలో ప్రశ్నించే గొంతు పశ్చిమ రాయలసీమ తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని గెలిపించాలని మండల క్లస్టర్ ఇంచార్జ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్ అన్నారు. శనివారం నందలూరు మండలంలోని కొత్త చాపల వారి పల్లి, మదన మోహనపురం, కొమ్మూరు, కోనాపురం, చింతకాయలపల్లి, కుంపిసీపురం గ్రామాలలో టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే శాసనసభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి 151 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి మనం తప్పు చేశామన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని దాదాపు 20 సంవత్సరాలు వెనక్కి పోయామన్నారు. అన్ని రాష్ట్రాల అభివృద్ధిలోనూ సంక్షేమ పథకాల్లో ముందుకు పోతుంటే ఆంధ్ర రాష్ట్ర మటుకు అప్పులు, భూములు దోపిడి, ఇసుక దోపిడీ, అత్యాచారాలు, గంజాయి, డ్రగ్స్ సరఫరాలో ఆంధ్ర రాష్ట్ర ముందుందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆంధ్ర రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు. వున్న పరిశ్రమలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు వెళ్లిపోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి చుక్క యానాది, మండల ఉపాధ్యక్షులు నరసయ్య, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జ్యోతి శివ, నాయకులు నాగార్జున, కొండయ్య, గౌస్ బేగ్, ఎంపీ రావు, వెంకటసుబ్బయ్య, శ్రీను పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యం:ఎస్పీ

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు అన్నారు. ప్రమాదకరమైన మలుపులు, ఘాట్ రోడ్లలో జరుగుతున్న ప్రమాదాల నివారణకు రూ.3 లక్షలతో కొనుగోలు చేసిన కాన్వెక్స్ మిర్రర్లు, ఎల్ఈడి లైట్ బ్యాటెన్స్, రేడియం జాకెట్లను ఎస్పీ శనివారం సిబ్బందికి అందజేశారు. జిల్లా ఎస్పీ ప్రధాన కార్యాలయావరణంలో ఏర్పాటు చేసిన ఈ పంపిణీ కార్యక్రమానికి ఎస్పి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో అత్యధికంగా 40 ప్రాంతాల్లో ప్రమాదకరమైన మలుపులను గుర్తించామన్నారు. హైవే పెట్రోలింగ్, రక్షక్, బ్లూ కోల్ట్స్ లను బలోపేతం చేయడంలో భాగంగా వారికి ఎల్ఇడి లైట్ బాటిల్స్, రేడియం జాకెట్లు అందజేశామన్నారు. హైవే పెట్రోలింగ్ వాహనాలు నిరంతరం రహదారులపై తిరుగుతూ ప్రజలకు అవసరమైన సమయాలలో సహాయపడేలా సూచనలు ఇచ్చామన్నారు. కొత్తగా శిక్షణ పొందిన సిబ్బంది సంబంధిత పోలీస్ స్టేషన్లకు అనుసంధానంలో ఉంటూ నిబద్ధతతో పనిచేస్తారన్నారు. ప్రధాన రహదారులపై వాహనాలను ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయకుండా చూసేలా సిబ్బంది చర్యలు తీసుకుంటారని చెప్పారు. వాహన దారులు కూడా భద్రతా నియమాలను పట్టించి పోలీసులకు సహకరించాలని ఎస్పి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రం

## బాలుర ఉన్నత పాఠశాల

విశాలాంధ్ర-గాలివీడు: ఈనెల 13న జరగనున్న టీచర్స్ ఎమ్మెల్సీ, గ్రాడ్యుయేట్లు ఎమ్మెల్సీల ఎన్నికల బూత్ ,మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలగా ప్రభుత్వం కేటాయించిందని తాసిల్దార్ దైవాదీనం పేర్కొన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల యందు బూతు నెంబర్ 99 గ్రాడియట్స్ ఎమ్మెల్సీ కేంద్రంగానూ, బూతు నెంబర్ 48 టీచర్స్ ఎమ్మెల్సీ కేంద్రంగానూ కేటాయించడం జరిగిందని తెలిపారు.మండల మొత్తం మీద 1119 గ్రాడియట్స్ ఓటర్లు ఉండగా, 64 టీచర్స్ ఓటర్లు కలరని పేర్కొన్నారు.ఈనెల 13వ తేదీన ఉదయం 8 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుందని సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుందని తెలిపారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లు ఏదైనా ఒక గుర్తింపు కార్డును తప్పక తీసుకొని రావాలని సూచించారు.

## గంగమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల కేంద్రానికి సమీపంలోని బండకాడఈడి గపల్లి వద్ద వెలసి ఉన్న గంగమ్మకు ఘనంగా పూజలు అభిషేకాలు నిర్వహించారు. తిరుణాల ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జాగారం కథా కాలక్షేపం నిర్వహించి శనివారం ఉదయం అమ్మవారికి పుట్టబంగారుతో పూజించి ఘనంగా పూజలు జరిపించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నరసింహారెడ్డి నాగరాజులకు మొదటి ప్రాధాన్యత ఓటు

విశాలాంధ్ర-చిట్వేలి : ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉద్యమ నేపథ్యం గల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కత్తి నర్సింహారెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోతుల నాగరాజుని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రైతు సంఘం నాయకుడు మలిశెట్టి జతిన్ మండలంలోని పట్టభద్రులను ఉపాధ్యాయులను కోరారు.

## ఎమ్మెల్సీగా శ్యాంప్రసాద్ రెడ్డిని గెలిపించండి

విశాలాంధ్ర-కలికిరి(పీలేరు ): స్థానిక మండల కేంద్రంలో వైయస్సార్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం మమ్మరం చేయడం జరిగింది. సందర్భంగా వేంపల్లి బావాజీ మాట్లాడుతూ తూర్పు రాయలసీమ పట్టభద్రుల యమ్ ల్ సి అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డి ని గెలుపు కొరకు పట్టభద్రుల ఓట్లను వేసి వేయించి గెలిపించాలని మండలంలో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది. రాష్ట్ర అభివృద్ధి వైయస్ జగన్మోహన్ రెడ్డితో సాధ్యమని కనుక కచ్చితంగా మీ అమూల్యమైన ఓటును ఎమ్మెల్సీ శ్యాంప్రసాదరెడ్డికి వేసి గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. బావాజీ మరి ఎక్కువగా మండలం లో అన్ని పార్టీ పనులు చాలా చురుగ్గా పని చేస్తున్నాడు వైసీపీ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రెడ్డప్ప, మైనార్టీ యువ నాయకులు బావాజీ, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయ ఆవరణలో గాంధీ విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో 25 అడుగుల మహాత్మాగాంధీ విగ్ర హాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. పీలేరు పంచాయతీ చరిత్రలో తొలిసారిగా పంచాయతీ కార్యాలయ ఆవరణలో 25 అడుగుల మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పై పట్టణ ప్రముఖులు, మేధావులు,స్వాతంత్ర యోధులు హబీబ్ బాషా కు సర్వత్రా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంప్రదాయ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే జివి శ్రీనాథరెడ్డి,పీలేరు మాజీ ఎంపిపి వెంకట్రామయ్య, వైఎస్సార్సీపీ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గ ఉమ్మడి కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర నగరూరుకి మొదటి ప్రాధాన్యత ఒకటి ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కిసాన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జయప్రకాష్ నారాయణ వర్మ, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బత్తల సుబ్రహ్మణ్యం, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ పందేటి శంకర్ రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఊటుకూరు చలపతి తదితరులు శనివారం తాడివారిపల్లి, కొండయ్యగారి పల్లి, అబ్బిరాజుగారిపల్లి, విపిఆర్ కండ్రిక, ఎస్ఆర్ కండ్రిక, సున్నపురాళ్లపల్లి, పొట్టి రాజుగారిపల్లి తదితర ప్రాంతాల్లోని పట్టభద్రుల ఓటర్ల నివాసాలకు వెళ్లి ఆప్యాయంగా పలకరించి బ్యాలెట్ సమూనా చూపించి కరపత్రాలు అందజేసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేపట్టారు.

## భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి ని గెలిపించాలి

**నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రమేష్ కుమార్ రెడ్డి**

విశాలాంధ్ర- రామాపురం: తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి. భూమి రెడ్డి రామ్ గోపాల్ రెడ్డిని గెలిపించాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండలంలోని గౌతమ్ హై స్కూల్లో టిడిపి నాయకులు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్సీ ఎన్నికలు సందర్భంగా ఆయా గ్రామాల్లోని పట్టపద్రులు. ఉపాధ్యాయుల తో మాట్లాడి తెలుగుదేశం పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆయన కోరారు. అధికార పార్టీ నాయకులు ధన ప్రభావం చూపుతున్నారని ప్రభావం లేకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని టిడిపి అభ్యర్థిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి మండలంలోని పలు గ్రామాల టిడిపి నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎం రమేష్ రెడ్డి. టిడిపి నాయకులు గడికోట గడికోట భాస్కర్ రెడ్డి. దివ్య కుమార్ రెడ్డి .చంద్రమౌళి .రిటైర్డ్ విఆర్ఓ గాలివీటి నరేంద్ర కుమార్ రెడ్డి. రామకృష్ణ గౌడ్. పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి మద్దతుగా ప్రచారం చేసిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - సుండుపల్లి : పట్టబద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మద్దతుగా తెలుగు తమ్ముళ్లు ప్రచారం నిర్వహించారు. శనివారం రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని శివాజీ నగర్, కృష్ణానగర్ బాలాజీ నగర్, అక్కంపల్లి, సాయన్నగారిపల్లి ప్రాంతాలలో కరపత్రాలతో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి మొదటి ప్రధాన ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేములయ్య, శివరాం నాయుడు, చంద్రశేఖర రాజు, పురుషోత్తం రాజు, సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీడిసిఎల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

### : మీగడ వెంకటేశ్వర రెడ్డి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి

విశాలాంధ్ర-పీలేరు: -రాష్ట్రంలో విద్యుత్ శాఖలో భారీగా 30,000 మంది వరకు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారందరినీ ముఖ్యమంత్రి పాద యాత్రలో ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చెయ్యాలని పిడిఎఫ్ గ్రాడ్యుయేట్ యంఎల్సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర రెడ్డి డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. యం ఎల్ సి ఎన్నికల ప్రచారం లో పీలేరు వచ్చిన సందర్భంగా మీడియా తో మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ?12,500 జీతంతో ఆర్థిక ఇబ్బందులతో ఉద్యోగాలు చేస్తున్నారు అన్నారు.పెరిగిన ధరలతో ఒక కుటుంబం రోజుకు ?400 జీతం తో గడపడం సాధ్యమేనా అని ప్రశ్నించారు.సాధారణంగా ఎక్కడైనా ఉద్యోగులకు ప్రమోషన్ వస్తె జీతం పెరుగుతుంది.కానీ ?15,000 జీతం తీసుకొనే వాచ్ మన్ కు షిఫ్ట్ ఆపరేటర్ గా ప్రమోషన్ వస్తె ?13,500 ఇవ్వడం గర్హనీయం అన్నారు. తాను అధికారంలోకి వస్తేనే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అయిన కరెంట్ బిల్ రీడర్ లకు పీస్ రేట్ విధానం రద్దు చేసి,నెలకు జీతం ఇస్తామని హామీ ఇచ్చారు.కానీ ఆచరణలో శున్యం.అనేకమంది కాంట్రాక్ట్ ఉద్యోగులు గత 20,15,10 సం నుండి పని చేస్తున్నారు.ఎప్పుడు రెగ్యులర్ చేస్తారా అని చకోరపక్షి లా ఎదురు చూస్తున్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరినీ రెగ్యులర్ చెయ్యాలనీ డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ సమస్యల పరిష్కారం కోసం నేను తప్పక కృషి చేస్తాను గ్రాడ్యుయేట్లు అందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నట్లు ప్రకటించారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రకు మద్దతుగా ప్రచారం:బిజెపి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల అభ్యర్థి రాఘవేంద్రకు మద్దతుగా శనివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పట్టభద్రులైన మేధావులారా ప్రజాస్వామ్యాన్ని రక్షించండి ఆలోచించి ఓటెయ్యండి అన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఉద్యోగులకు, నిరుద్యోగులకు ఇతర ఏ వర్గాలకు కూడా ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కేవలం సంక్షేమం పేరుతో బటన్ నొక్కడం డప్పు కొట్టుకోవడం తప్ప రాష్ట్ర అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రంలో వేలాదిమంది పట్టులై సర్టిఫికెట్లు చేత పట్టుకొని ఎలాంటి ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు ఇతర దేశాలకు వెళ్లి పని చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారికి నెల జీతం ఇవ్వలేని పరిస్థితిలో రాష్ట్రం ఉందని, వారి జీతం డబ్బులు వివిధ రూపాల్లో దాచుకున్న డబ్బును కూడా ప్రభుత్వం ఇతర కార్యక్రమాలకు వాడుకొని వారిని కూడా మోసం చేసిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టుపోగుల ఆదినారాయణ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదెల శ్రీనివాసులు, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, పట్టణ కార్యదర్శి మాకం రవికుమార్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్యచంద్ర, బిజెపి నాయకులు టీ హరిప్రసాద్, తోట నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డలకు విషమిచ్చి తల్లి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: భర్త పట్టించుకోవడం లేదని ఇద్దరు బిడ్డలతో కలసి తల్లి ఆత్మహత్యా యత్నం చేసిన ఘటన మదనపల్లెలో కలకలం రేపింది. పట్టణంలోని బెంగళూరు రోడ్డు, చిప్పిలికి చెందిన చంద్రశేఖర్ , నాగమణి(29), దంపతులకు పుష్పావతి(11), వైశాలి(9) కుమార్తెలు ఉన్నారు. చంద్రశేఖర్ ఆటో నడుపుకుంటుండగా నాగమణి కూలి పనులతో బిడ్డలని పోషించుకుంటుంది. ఈ క్రమంలో చంద్రశేఖర్ అదే ప్రాంతంలో ఉంటున్న మరో మహిళతో ఏడాదికాలంగా అక్రమ సంబంధం నేర్పుతున్నాడు. ఇన్నాళ్లు చూసి చూడనట్లు వ్యవహరించిన నాగమణికి భర్త తీరని అన్యాయం చేసి మోసం చేశాడు. ప్రియురాలతో కలసి నెల రోజుల క్రితం కనిపించకుండా వెళ్లిపోయాడు. దీనిపై బాధితురాలు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిన వారు పట్టించుకోలేదని విసిగెత్తిపోయింది. పిల్లలు పస్తులు ఉండడం చూడలేక చెల్లించి పోయింది. తన బిడ్డలతో పాటు తను నరకం అనుభవించదానికి కారణమైన భర్త చంద్రశేఖర్ తో పాటు అతని ప్రియురాలు, తన భర్తకు సహకరించిన మరి కొంతమంది పైన మూడు పేజీల సూసైడ్ నోట్ రాసి తమ చావుకు కారణం అంటూ వారి పేర్లతో సహా వివరించింది. అనంతరం తన ఉంటున్న ఇంట్లోనే పురుగుమందు పిల్లలకు తాపించి తాను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పొరుగింటి వారు గమనించి బాధితులను హుటాహుటిన ఆటోలో స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు ముగ్గురికి మెరుగైన వైద్య చికిత్సలు అందించడంతో వారు ప్రాణపాయం తప్పి ప్రస్తుతం కోలుకుంటున్నారు. ఘటన సమాచారం అందుకున్న మదనపల్లి రూరల్ పోలీసులు బాధితులను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పిల్లలు అల్లరి చేస్తున్నారని ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-మదనపల్లి : పిల్లలు తన మాట వినకుండా అల్లరి చేస్తున్నారని సంస్థాపంతో యువతి పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. శనివారం మొలకలచెరువు మండలంలో చోటుచేసుకున్న ఘటనపై పోలీసుల కథ మేరకు వివరాలు.. ములకలచెరువు మండలం దేవలచెరువు పంచాయితీ ఎర్రం రెడ్డి గారి పల్లి కి చెందిన మల్లికార్జున భార్య అంజలి 22 కు ఇద్దరు సంతానం. వారు తల్లిదండ్రులు మాట్ల వినకుండా అల్లరి చేస్తున్నారని మనస్థాపంతో ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు బాధ్యతరాలని చికిత్స నిమిత్త మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా డాక్టర్లు వైద్యం అందించడంతో కోలుకుంటుంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## జిల్లా ఆస్పత్రికి చేరిన కాయకల్ప బృందం

విశాలాంధ్ర-మదనపల్లి రురల్: మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం రాష్ట్ర కార్యకల్ప బృందం సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి తనిఖీ కి రాష్ట్ర కాయ కల్ప బృందం సభ్యులు సురేంద్రనాథ్, హేమంత్ కుమార్, డిస్ట్రిక్ట్ బృందం సభ్యురాలు పద్మావతిలు ఆస్పత్రి వార్డులతో పాటు అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, రోగులకు అందుతున్న సేవలపై నివేదికలు సిద్ధం చేసి ఢిల్లీ కి పంపనున్నట్లు తెలిపారు.

## క్రీడాకారులకు ఎల్లవేళలా తోడుంటా

### - క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీల ప్రారంభంలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి టౌన్: నియోజకవర్గంలోని క్రీడాకారులకు ఎల్లవేళలా తోడుంటామని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని ఈద్గా మైదానంలో అబూసిద్ధిక్ ట్రావెల్స్ స్పాన్సర్ షిప్ తో, వైఎస్ఆర్ సిపి మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ ఆధ్వర్యంలో జరుగుచున్న క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ పోటీలను శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు.తొలుత ఆయన క్రీడాకారులును పరిచయం చేసుకున్నారు.టాస్ వేసి ఫైనల్ పోటీలను ప్రారంభించారు.కొద్దిసేపు ఆయన బ్యాటింగ్ చేసి క్రీడాకారులును ఉత్సాహ పరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఇరవై రోజుల పాటు నలభై మ్యాచ్ లును ఈద్గా మైదానంలో అత్యంత ఉత్సాహంగా నిర్వహించి నేడు ఫైనల్స్ జరుగుచుండడం హర్షణీయమన్నారు.టి -20 మ్యాచ్ లు రాయచోటి లో జరగాలని ఆయన ఆకాంక్షించారు.గెలుపోటములును సమానంగా క్రీడాకారులు స్వీకరించాలన్నారు. యువత ఆవేశాలుకు ఎప్పుడూ లోనూ కాకూడదని, క్రమశిక్షణ,మంచి గుణాన్ని పెంపొందించు కోవాలన్నారు. రాబోయే తరాలకు ఉపయోగపడే విధంగా రాయచోటి నియోజక వర్గంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామ న్నారు. మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష మాట్లాడుతూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సారధ్యంలో త్వరలో సుమారు ఇరవై ఎకరాలలో రూ 50 కోట్ల నిధులుతో క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుందన్నారు.వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్ మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తున్నారన్నారు.వైఎస్ఆర్ సిపి జిల్లా మైనారిటీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలకు జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.ఈద్గా అభివృద్ధిలో ఎంపీ మిథున్ రెడ్డి,ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ల కృషి గొప్పదన్నారు.విన్నర్స్ కు రూ 50 వేలు బహుమతిని తాను, రన్నర్స్ కు రూ 30 వేలు బహుమతిని అబూ సిద్ధిక్ ట్రావెల్స్ వారు అందాచేస్తు న్నారన్నారు.

నేతల వ్యూహం ఫలించేనా.!

## హోరాహోరీగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -రాజంపేట: మార్చి 13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారి పార్టీ, ప్రతిపక్ష పార్టీ, వామపక్షాలు బలపరిచిన అభ్యర్థులను గెలిపే లక్ష్యంగా దృష్టిలో పెట్టుకొని ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలను నెలరోజుల పాటు నిర్వహించారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి తెరదించారు. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల ప్రచారంలో బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరికివారు ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి తమకే మొదటి ప్రాధాన్యత ఓటు వెయ్యాలని అభ్యర్థించిన విషయం తెలిసిందే. వైఎస్ఆర్సిపి అధికార పార్టీ తరఫున పట్టభద్రుల బరిలో నిలిచిన వెన్నపూస రవీంద్రారెడ్డిని మొదటి ఓటు ప్రాధాన్యతతో గెలిపించేందుకు అధికార పార్టీ నేతలు జోరుగా ఓటర్లను కలిసి గెలిపించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ప్రతిపక్ష పార్టీలో పట్టభద్రులు బరిలో నిలిచిన భూమి రెడ్డి రామగోపాల్ రెడ్డిని గెలిపించేందుకు పసుపు నేతలు అధికార పార్టీ వైఫల్యాలను ఓటర్ల దృష్టికి తీసుకువెళ్లి ప్రచారాన్ని నిర్వహించారు. మరోవైపు వామపక్షాలు తరపున బరిలో నిలిచిన పిడిఎఫ్ అభ్యర్థులైన కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజును గెలిపించాలని ప్రజా సంఘాలు ఊహించని రీతిలో ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. గెలుపే లక్ష్యంగా ఎవరికి వారు పట్టభద్రుల ఎన్నికల్లో తమ అభ్యర్థులను గెలిపించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వీరితోపాటు స్వతంత్రంగా బరిలో నిలిచిన అభ్యర్థులు కూడా తనదైన శైలిలో ఓటర్లను కలిసి తమకే మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. రెండు ఎమ్మెల్సీ పదవుల కోసం 39 మంది పట్టభద్రులు, 12 మంది ఉపాధ్యాయ అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు.ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలో నెలరోజులుగా ఎన్నికల ప్రచారం కోలాకోలంగా సాగింది.2,09,800 మంది పట్టభద్ర ఓటర్లు,1,41,400 మంది ఉపాధ్యాయ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రచారాన్ని హోరెత్తించారు. సోమవారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే నేతలు నమ్మకమైన వారిని ఏజెంట్లుగా పెట్టుకుంటున్నారు. మరోవైపు సాంకేతిక టెక్నాలజీ ద్వారా ఓటర్లకు సెల్ ఫోన్ల ద్వారా సందేశాలను పంపుతున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనప్పటికీ సోమవారం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తంగా ఉంటాయని చెప్పడంలో సందేహం లేదు.

## పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి:ఏఐటీయూసీ,సిఐటీయు పిలుపు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మార్చి 13 న జరగనున్న పశ్చిమ రాయలసీమ శాసన మండలి ఎన్నికల్లో ఉద్యమాలకు బాసటగా నిలుస్తున్న పీడిఎఫ్ అభ్యర్థులను గెలిపించమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు కోరారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ, సిఐటియు నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పశ్చిమ రాయలసీమ నుండి కత్తి నరసింహారెడ్డి ,పోతుల నాగరాజు పోటీ చేస్తున్నారని. ఉద్యోగ, కార్మిక, ఉ పాధ్యాయ, ప్రజా సంఘాలు బలపరుస్తున్నాయి. వీరికి 1వ ప్రాధాన్యతా ఓట్లు వేసి గెలిపించాల్సిందిగా ఉద్యోగులు, కార్మికులకు మరియు వారి కుటుంబసభ్యులకు వారు విజ్ఞప్తి చేశారు. కేంద్ర బిజెపి, రాష్ట్ర వైసిపి పార్టీ ల అభ్యర్థులను, ఓడించి వారి పాలనకు కార్మిక, ఉద్యోగ, ఉపాధ్యాయులు వ్యతిరేకంగా ఉన్నారని ఈ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని కోరారు. పిడిఎఫ్ అభ్యర్థులు 2007 నుండి ప్రజా సేవకు అంకితమై పని చేస్తున్నారు. నీతిమంతమైన రాజకీయాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరు సంపాదన కోసం కాకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు కార్మికుల సమస్యల పరిష్కారం పనిచేస్తున్నారు. చట్ట సభ లోపల మరియు వెలుపల ప్రజా ఉద్యమాలకు మద్దతుగా నిలబడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, స్కీం వర్కర్లు, టైంస్కేల్, డైలీవేజ్ ఉద్యోగులు తదితరుల కోర్కెల పరిష్కారం కోసం ప్రభుత్వం తో రాయబారాలు నడుపుతున్నారు. ఉద్యోగులు, కార్మికులతో కలిసి పోరాటాలలో పాల్గొంటున్నారు. ఇటువంటి అభ్యర్థులు గెలిస్తే ఉద్యోగులు, కార్మికులకు ప్రయోజనకరం. కావున వీరిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు, కష్ట జీవులకు వ్యతిరేకంగా పని చేస్తున్నాయి. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులకు నష్ట దాయకమైన లేబర్ కోడ్లు ఆమోదించింది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదు. విభజన హామీలు అమలు చెయ్యలేదు. విశాఖ స్టీలు ప్రైవేటీకరిస్తున్నది. రాష్ట్రానికి తీరని ద్రోహం మోడి ప్రభుత్వం చేస్తున్నది.. అయినా ప్రజావ్యతిరేక ప్రైవేటీకరణ, సరళీకరణ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం బలపరుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎప్రకారం సిపిఎస్ ను రద్దు చేయలేదు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యలేదు. సమానపనికి సమాన వేతనం అమలు చెయ్యడంలేదు. అంగన్వాడీ, ఆశా, ఎండిఎం, విఓ.ఎ, ఉపాధిహామి, వెలుగు, నేషనల్ హెల్త్ మిషన్, సమగ్ర శిక్ష తదితర ఉద్యోగుల మున్సిపల్, గ్రామపంచాయితీ తదితర ఉద్యోగులు, కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదు. ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు సకాలానికి ఇవ్వడంలేదు. రకరకాలయాప్లు తెచ్చి పనిభారం పెంచింది. భవన నిర్మాణం, హమాలీ, రవాణా కార్మికుల సంక్షేమ పథకాలకు తిలోదకాలు ఇచ్చింది. 50 లక్షలకు పైగా పనిచేస్తున్న షెడ్యూల్ పరిశ్రమలలోని కార్మికులకు కనీసవేతనాలను సవరించడంలేదు. సమస్యలు పరిష్కారం కోసం అడిగిన వాళ్ళమీద కక్షసాధింపు చర్యలకు పూనుకున్నది. ఇటువంటి సమయంలో మన సమస్యలను శాసన మండలిలో ప్రస్తావించడానికి, మన పోరాటాలకు అండగా నిలవడానికి పిడిఎఫ్ ఎంఎల్సి ల అవసరం ఎక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బత్తల వెంకటరమణ, రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, సిఐటియు నాయకులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిలకు పట్టం కట్టండి

### ఎమ్మెల్సీ అభ్యర్థులు వెన్నుపూస రవీంద్రా రెడ్డి,రామచంద్రారెడ్డి లను ఆశీర్వదించండి: ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి...

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఈ నెల 13 తేదీన జరగనున్నఎం ఎల్ సి ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులను ఆశీర్వదించాలని పట్టుబద్రుల, ఉపాధ్యాయ ఓటర్లను వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కోరారు.వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం జనరంజకంగా, ఆదర్శంగా, పారదర్శకంగా పాలన అందిస్తోందన్నారు. నాడు నేడుతో ప్రభుత్వ పాఠశాలలు,ఆసుపత్రుల బలోపేతాన్ని ఈ ప్రభుత్వం చేస్తోందన్నారు.గ్రామ సచివాలయ, వాలంటరీ వ్యవస్థలతో ప్రజల చెంతకే పాలన అందించడం జరుగుతోందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల సంక్షేమంపై ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఎన్ని ఉద్యోగాలు కల్పించారో అందరికి తెలిసిందేనన్నారు. జగన్ ప్రభుత్వంలో ఏక కాలంలోనే 1..40 లక్షల సచివాలయ ఉద్యోగాలను కల్పించడం ఒక రికార్డ్ అని తెలిపారు.వాలంటీర్లుగా 2.70 లక్షల మందిని నియమించడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఫిట్ మెంట్ 23 శాతం, రిటైర్మెంట్ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంపు,ఆశ వర్కర్లకు రూ 3 వేల నుంచి రూ 10 వేలకు పెంపు, అంగన్వాడీ వర్కర్లకు రూ 11,500, మినీ అంగన్వాడీ వర్కర్లుకు రూ 7 వేలు,ఆయాలకు రూ 7 వేలు,హోమ్ గార్డులకు రూ 18 వేల వేతనాన్ని రూ 20, 250 కు పెంపు,పారిశుద్యపు కార్మికులకు రూ 12 వేల నుంచి రూ 18 వేలకు పెంపు,ప్రభుత్వంలో ఆర్ టి సి విలీనం,ప్రభుత్వ పాఠశాలల్లోని వంట ఏజన్సీలకు గౌరవ వేతనం రూ వెయ్యి నుంచి రూ 3 వేల పెంపు,సెర్ప్, మెప్మాలలో పనిచేస్తున్న యానిమేటర్లకు, రీసోర్స్ పర్సన్లకు రూ 10 వేల వేతనం,పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులుకు వేతనం రూ 35,120 నుంచి రూ 40,270 కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.ఐటీవల విశాఖ పట్టణంలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో రూ 13 లక్షల కోట్ల పెట్టుబడుల ఎం ఓ యు లు జరిగిన నేపథ్యంలో యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కలగనున్నా యన్నారు.కష్టపడే మనస్తత్వం , వినయం విధేయత, విద్యావంతుడు అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎం ఎల్ సి అభ్యర్థి వెన్నుపూస రవీంద్రా రెడ్డిని ,విద్యావంతుడు, ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చే సత్తాకలిగిన రామచంద్రారెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి ఓటరుని కలిసి ప్రభుత్వం అందించిన పథకాలును, యువతకు, ఉపాధ్యాయ,ఉద్యోగ వర్గాలకు చేస్తున్న మేలును వివరించడంతో పాటు ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసుకురావడంలో పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా వ్యవహరించి, నియోజక వర్గం ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

## లోకేష్ పాదయాత్రకు కొత్తకోటలో అపూర్వ ఆదరణ

విశాలాంధ్ర-మదనపల్లె: చేనేత నగరం నుంచి కంట్టె వారి పల్లి వరకు రోడ్డు పొడవునా జననీరాంజన లోకేష్ ను కలిసిన పలువురు రైతులు మహిళలు టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రకు శనివారం అపూర్వ స్పందన లభించింది 40 రోజు పాదయాత్ర తంబళ్లపల్లి నియోజకవర్గం చేనేత నగరనుండి కంట్టెవారి పల్లి వరకు పాదయాత్ర జరిగింది బస చేసిన చేనేత నగర శిబిరం నుండి ఉదయం తొమ్మిది గంటలకు పాదయాత్ర మొదలై మధ్యాహ్నం రెండు గంటలకు కంటే వారి పల్లి కి చేరుకున్నారు పాదయాత్ర సాయిన మార్గాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు ప్రజలు లోకేష్ కుఅడుగడుగున బ్రహ్మరథం పట్టారు ఈ సందర్భంగా తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ అంగళ్ల దగ్గర ఘన స్వాగతం పలికారు అలాగే అంగళ్లు దమ్మున్న బావి కంటి వారి పల్లి తదితర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు ప్రతి గ్రామం దగ్గర ప్రజలు వారి సమస్యలను లోకేష్ కు అర్జీ రూపంలో విన్నవించారు అక్కడ అక్కడ లోకేష్ మహిళతో మాట్లాడుతూ సమస్యలపై ఆరా తీశారు సమస్యలపై పరిశీలించి టిడిపి ప్రభుత్వం రాగానే సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అలాగే టేర్రకోట కుమ్మరిల్లుతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు వారు మాట్లాడుతూ ఎలాంటి పరికరాలు లేకుండా మట్టితో ఎంతో అద్భుతంగా బొమ్మలు .వస్తువులు తయారు చేస్తున్నామని మాకు పనిముట్లు మంజూరు చేస్తే మరింత నైపుణ్యంతో రకరకాల వస్తువులు తయారు చేస్తామని అలాగే మంచి ఏరియాలో బిల్డింగ్ మంజూరు చేయాలని లోకేష్ కు విన్నవించారు ప్రభుత్వం రాగానే అవసరమైన పనిముట్లు తయారీ కేంద్రం మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు అలాగే తంబళ్ళపల్లి నియోజకవర్గం టిడిపి ప్రభుత్వంలో అభివృద్ధి చేశామని ప్రభుత్వం రాగానే అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని అయన ప్రజలతో అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి పర్వీన్ తాజ్ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ తంబళ్ళపల్లి పోల్ కన్వీనర్ కుడుం శ్రీనివాసులు రాజంపేట బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్ పెద్దమండ్యం పార్టీ కన్వీనర్ బిల్డర్ రమణ బి కొత్తకోట కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి నాయకులు మెటుకుశివ దేవరింటి కుమార్ తదితరులు పాల్గొన్నారు

### లోకేష్ శిబిరం దగ్గర ఉత్కంఠ

### భారీగా మోహరించిన పోలీసులు

రాష్ట్రంలో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికలు ఎలక్షన్ కోడ్ ఉండడంతో లోకేష్ పాదయాత్ర ఆపాలని పోలీసులు సూచించారు దీంతో లోకేష్ బస శిబిరం దగ్గర ఉత్కంఠ రేగింది ఎలక్షన్ కోడ్ ఉన్నందువలన లోకేష్ ఇక్కడ ఉండకూడదని ఇక్కడ నుండి వెళ్లి పోవాలని పోలీసులు ఆయనకు సూచించారు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు లోకేష్ ఆయన శిబిరంలో ఉండడంతో ఆయన ఇక్కడి నుండి వెళ్ళుతారా లేదా అనే టెన్షన్ పోలీసులలో నెలకొంది లోకేష్ 5 గంటలకు ఆయన సతీమణితో తిరుపతికి బయలుదేరి వెళ్లారు దీంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

## మదనపల్లిలో వ్యక్తి అదృశ్యం

విశాలాంధ్ర- మదనపల్లి : మదనపల్లిలో వ్యక్తి అదృశ్యంపై ఒకటవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్ శనివారం విలేకరులకు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక అపరవిధి సమీపంలో ఉంటున్న జి జై చంద్ర వారం రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అతని భార్య శశికళ పలుచోట్ల గాలించిన ఆమెకి ఆచూకీ లభించకపోవడంతో చేసేది లేక 1 టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతుకు గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన శనివారం ములకలచెరువు మండలంలో జరిగింది.. బాధితుల కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వేపూరు కోట పంచాయతీ పేయ వారి పెంటకు చెందిన రైతు మహదేవరెడ్డి 48 సొంత పని మీద బైకులు మొలకల చేరుకు వస్తుండగా మార్గమధ్యంలోని వేపూరు కోట వద్ద ఆటో ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్సలు పొందుతున్నాడు. ఘటనపై ములకలచెరువు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## భూమిరెడ్డిని మెజారిటీతో గెలిపించండి

### : యెద్దల విజయ సాగర్

విశాలాంధ్ర-నందలూరు :: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజంపేట మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ యెద్దల విజయ సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు తొందర్లోనే స్వస్తి పలికి ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికై తోడ్పాటును అందిస్తామని మరియు నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామన్నారు. శనివారం మండలంలోని ఆడపూరు గ్రామపంచాయతీలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ ఆధ్వర్యంలో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా వారు ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత వైసిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి జరగక ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని కావున భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుంటే రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయని వారు హితవు పలికారు. వైసిపి పాలనలో నాయకులు సంక్షేమం అనే ముసుగులో వేల కోట్ల రూపాయలు దోచుకుని దాచుకోవడానికి వున్నారే తప్ప ప్రజాసేవ పూర్తిగా విస్మరించారని వారు ఎద్దేవా చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పల శ్రీనాథ్, తోట శివశంకర్, కొండిశెట్టి సుదర్శన్, కల్లూరు సుబ్బరాయుడు, అబ్రహం, జాకెట్ వెంకటరమణ, మునెయ్య, సుబ్బరాయుడు, సూరి పాల్గొన్నారు.

## 13న చింతకోటమ్మ తిరుణాల

విశాలాంధ్ర - సుండుపల్లి : మండల పరిధిలోని పొలిమేరపల్లి పంచాయతీ లోని పూజారి వాండ్లపల్లిలో వెలసి ఉన్న చింతకోటమ్మ తిరుణాల ఈనెల 13వ తేదీన జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. తిరుణాల ఉత్సవాల్లో భాగంగా నేటి ఉదయం అమ్మవారికి ప్రత్యేక ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించి అలంకరణ చేస్తారని రాత్రికి జాగారం ఉంటుందని సోమవారం ఉదయం బోనాల కార్యక్రమం చేపట్టి రాత్రికి రంగురంగుల విద్యుత్ అలంకరణతో చాందిని బండ్లు తిరిగి తిరుణాల జరుగుతుందని కావున భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని గ్రామస్తులు కోరారు.

### నాల్గవ సారి బార్ అసోసియేషన్

## అధ్యక్షునిగా నరసింహులు

విశాలాంధ్ర-నందలూరు :: వరుసగా నాల్గవ సారి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ అడ్వకేట్ దాసరి నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. మండలంలోని నందలూరు జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు నందు శనివారం బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలకు సీనియర్ అడ్వకేట్ ఓ.వి.కృష్ణారెడ్డి ఎలక్షన్ అధికారిగా వుండగా దాసరి నరసింహులుని నందలూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నాల్గవసారి ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకోవడం జరిగినది. అలాగే షేక్ మొహమ్మద్ అలీ వైస్ ప్రెసిడెంట్గా. సెక్రటరీగా గొబ్బిల సుబ్బరామయ్య, జాయింట్ సెక్రటరీగా అనుదీప్. ట్రెజరర్ వినయ్, లైబ్రేరియన్ సెక్రటరీగా మాడపూరి నళిని. కల్చరల్ సెక్రటరీ హెచ్.ఆనందకుమార్. స్పోర్ట్స్ సెక్రటరీగా సయ్యద్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సీనియర్ న్యాయవాదులు డి.మల్లికార్జున. మేఘనాదం. పి.శంకర్లు పాల్గొని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా దాసరి నరసింహులు మాట్లాడుతూ బార్ సభ్యలకు కృతజ్ఞులు తెలియజేస్తున్నానని, తనవంతు బార్ పురోభివృద్ధికి .మరియు నూతన కోర్ట్ భవనానికి కృషి చేస్తానని తెలిపారు.